

ఆంధ్రజ్యోతి



ముగ్గులను పరిశీలిస్తున్న హోంమంత్రి వంగలపూడి అనిత, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ, 'ఆంధ్రజ్యోతి' విజయవాడ యూనిట్ మేనేజర్ వి.మురళీ తదితరులు (ఇన్‌సెట్‌లో) పోటీదారులు తీర్చిదిద్దిన రంగవల్లులు

ముగ్గులోలికే..

విజయవాడలో 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' ముత్యాల ముగ్గుల పోటీల ఫైనల్స్

ముఖ్య అతిథిగా హాజరైన హోంమంత్రి వంగలపూడి అనిత

ఆకాశంలో హరివిల్లులు
క్యూ కట్టినట్టు...
ఇంద్రధనస్సులోని రంగులన్నీ
ఇలపై ఒలికినట్టు..
అప్పటివరకు ఖాళీగా
కనిపించిన ప్రాంగణాల్లో
కమనీయ దృశ్యాలు
ఆవిష్కృతమయ్యాయి.
తరుణులు తోటమాలులై
నిమిషాల వ్యవధిలో
గుబాళించే రంగుల
పూదోటను సృష్టించారు.
రంగుల వైభవాన్ని అంగరంగ
వైభవంగా కళ్లకు కట్టారు.

ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు.. గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్‌వారి పర్‌ఫెక్ట్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) ఫైనల్స్ శనివారం ఘనంగా జరిగాయి. విజయవాడలోని నారా చంద్రబాబు నాయుడు కాలనీలోని బ్యాడ్మింటన్ కోర్టులో నిర్వహించిన ఈ పోటీల్లో రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాలతో పాటు తమిళనాడు, కర్ణాటక విజేతలు కలిపి మొత్తం 15 మంది పాల్గొన్నారు. ప్రథమ బహుమతితో పాటు మూడు ద్వితీయ బహుమతులను అందజేశారు. హోంమంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా విచ్చేయగా, ఉమ్మడి కృష్ణా జిల్లాపరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ జ్యోతి వెలిగించి ఫైనల్స్ పోటీలను ప్రారంభించారు. న్యాయనిర్ణేతలుగా అబ్బూరి రత్నలక్ష్మి, సూరపనేని ఉషారాణి వ్యవహరించారు. - ఆంధ్రజ్యోతి, విజయవాడ

పుంజుకున్నాయ్

జిల్లావ్యాప్తంగా భారీగా సిద్ధమైన కోడిపందేల బరులు

కేసినోతో పాటు పేకాట, గుండాట కూడా..

- ఒక్కో పందేనికి రూ.లక్షల్లో రేటు పెట్టిన నిర్వాహకులు
- జిల్లావ్యాప్తంగా దాడులు చేస్తున్న పోలీసులు
- తెరవెనుక మాత్రం నిర్వాహకులతో బేరసారాలు
- గన్నవరం నియోజకవర్గంలో భారీగా శిబిరాలు
- అంపాపురంలో హైటెక్ హంగులతో అంతా సిద్ధం

కోర్టులు హెచ్చరిస్తున్నా.. పోలీసులు దాడులు చేస్తున్నా.. సంక్రాంతి పండుగ ముసుగులో కోడిపందేల బరులు భారీగా సిద్ధమవుతున్నాయి. పేకాట, గుండాటతో పాటు కేసినోకు కూడా పక్కా ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. ఓవైపు బరుల నిర్వాహకులు పెద్ద ఎత్తున సౌకర్యాలు సమకూరుస్తూ దర్జాను ప్రదర్శిస్తుండగా, మరోవైపు రూ.కోట్లలో ఖర్చుచేసైనా పంతం నెగ్గించుకోవాలని పందెపురాయుళ్లు మీసాలు మెలేస్తున్నారు. మొత్తానికి సోమవారం నుంచి జిల్లావ్యాప్తంగా వందల బరుల్లో కోళ్లు రూ.కోట్ల కోసం కొట్టుకోనున్నాయి.

- మచిలీపట్నం, ఆంధ్రజ్యోతి



ఈడుపుగల్లులో పందేల కోసం కోళ్లకు స్విమ్మింగ్ చేయిస్తున్న పందెపురాయుళ్లు



సూరంపల్లిలో బరి



అంపాపురంలో బరులను తొలగిస్తున్న పోలీసులు

అంపాపురంలో భారీ ఏర్పాట్లు

బాపులపాడు మండలంలోని అంపాపురంలో హైటెక్ హంగులతో కోడి పందేలు, పేకాట నిర్వహించేందుకు భారీస్థాయిలో శిబిరాన్ని ఏర్పాటుచేశారు. పోలీసులు శనివారం ఈ శిబిరం వద్దకు వెళ్లి తనిఖీలు చేసినా నిర్వహకులు అంతగా పట్టించుకోలేదు. ఇక్కడ పండుగ మూడు రోజుల్లో రూ.వందకోట్ల వరకు నగదు చేతులు మారుతుందని నిర్వాహకులు ప్రచారం చేస్తున్నారు. ఇక్కడ కోడిపందేలకు సంబంధించి ఓ పెద్దబరి, నాలుగు చిన్నబరులు, పదికిపైగా పేకాట శిబిరాలు, మూడు కేసినోలు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు. కేసినో నిర్వహణ కోసం గోవా నుంచి మనుషులను తీసుకొచ్చారు. పెద్దబరుల్లో ఒక్కో కోడిపందేనికి కనీసం రూ.20 లక్షలుగా నిర్ణయించారు. చిన్నబరుల్లో రూ.లక్షన్నర నుంచి రూ.రెండు లక్షల వరకు కోడిపందేలు నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. ఈ శిబిరాల్లో మద్యం సరఫరాకు ఏర్పాట్లు చేస్తున్నారు. శిబిరాల్లో ఏసీ గదులు, ఎల్‌ఈడీ స్క్రీన్లు సిద్ధం చేస్తున్నారు.

- గుడివాడ నియోజకవర్గంలోని బొమ్ములూరు, వలివర్తిపాడు, నందివాడ మండలం పోలుకొండ, రుద్రపాక, తమిరిశలో కోడిపందేలు, పేకాట శిబిరాలు నిర్వహించేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేశారు. గుడ్లవల్లేరు మండలం వేమవరం, కౌతవరం, కూరాడ, పెంజెంద్రలో ఏర్పాటుచేసిన బరుల వద్దకు పోలీసులు, మండల స్థాయి ప్రత్యేక బృందాలు వెళ్లి శనివారం శిబిరాలను తొలగించాయి. అయినా ఇక్కడ మిగతా 6లో..

కఠిన చర్యలే

పందెపురాయుళ్లకు కలెక్టర్ వార్నింగ్

జిల్లాలో కోడి పందేలు నిర్వహిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బాలాజీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలో ఎక్కడా కోడిపందేల శిబిరాలు నిర్వహించకుండా గ్రామ, మండలస్థాయిలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎస్ఐ, సీఐలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు.

కత్తిపూడిలో రోడ్డు ప్రమాదం

అడ్డపర్రలో విషాదం

ముగ్గురు మృతి



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

కృత్తివెన్ను, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : తూర్పుగోదావరి జిల్లాలోని కత్తిపూడి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలానికి చెందిన ముగ్గురు మృతిచెందారు. వివరాల ప్రకారం.. అడ్డపర్ర గ్రామానికి చెందిన కరింశెట్టి శివన్నారాయణ (38) కుటుంబంతో కలిసి కొంతకాలంగా భీమవరంలో నివాసముంటున్నారు. అన్నవరంలోని సత్యనారాయణస్వామి దర్శనం కోసం శుక్రవారం రాత్రి తన భార్య దివ్య తేజస్విని (34), చెల్లి చెవ్వాకుల ప్రసన్న, బావ శ్యాంప్రసాద్, అన్న మధు, అత్తయ్యతో కలిసి కారులో ప్రయాణమయ్యారు. శనివారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో కత్తిపూడి వద్ద ఆగి ఉన్న లారీని వీరి కారు ఢీకొట్టడంతో శివ, అతని భార్య దివ్య, బావ శ్యాంప్రసాద్ అక్కడికక్కడే మృతిచెందారు. చెల్లి ప్రసన్నకు తీవ్ర గాయాలు కాగా, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నారు. అన్న మధు, అత్తయ్య, డ్రైవర్‌కు స్వల్పగాయాలయ్యాయి. దీంతో స్వగ్రామమైన అడ్డపర్రలో విషాదఛాయలు అలముకున్నాయి.

ఒకటే రద్దీ

విజయవాడకు పోటెత్తిన ప్రయాణికులు



- పీఎన్‌బీఎస్, రైల్వేస్టేషన్ కిటకిట
- శనివారం ఒక్కరోజే 4 లక్షల మంది రాక
- చిల్లకల్లు, కీసర టోల్‌ప్లాజాల వద్ద ట్రాఫిక్
- పొట్టిపాడు, కలపర్రు ప్లాజాల వద్ద కూడా..
- విమానాశ్రయంలోనూ అదే పరిస్థితి
- ఆదుకున్న విజయవాడ బైపాస్ రోడ్డు
- బెజవాడలో ట్రాఫిక్‌కు కాస్త ఊరట

విజయవాడ, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : పండుగ ప్రయాణాలు ఊపందుకున్నాయి. శనివారం ఒక్కరోజే హైదరాబాద్ నుంచి రికార్డుస్థాయిలో 4 లక్షల మంది విజయవాడ వచ్చారని అంచనా. ఆర్టీసీ, ప్రైవేట్ బస్సులు, రైళ్లు, విమానాల ద్వారా లక్షన్నర మంది వరకు ప్రయాణాలు సాగించగా, మిగిలిన రెండున్నర లక్షల మంది కూడా సొంత వాహనాలు, క్యాబ్‌ల ద్వారా వచ్చారు. హైదరాబాద్ నుంచి వచ్చిన ట్రాఫిక్ అంతా జగ్గయ్యపేట దగ్గర చిల్లకల్లు, కీసర టోల్‌ప్లాజా వద్ద బారులు తీరాయి. జాతీయ రహదారిపై నిరంతరాయంగా కార్ల కాన్వాయ్ కనిపించింది. హైదరాబాద్ నుంచి విజయవాడకే కాకుండా రాజమండ్రి, కాకినాడకు పెద్ద సంఖ్యలో సొంత వాహనాలు, క్యాబ్‌లలో వచ్చారు. దీంతో విజయవాడ నగరంలో జాతీయ రహదారులపై తీవ్ర ట్రాఫిక్ కనిపించింది.

పీఎన్‌బీఎస్ కిటకిట

శనివారం మధ్యాహ్నం 3 గంటల వరకు హైదరాబాద్ నుంచి షెడ్యూల్ బస్సులు కాకుండా రికార్డు స్థాయిలో 250 స్పెషల్స్ నడిపారు. హైదరాబాద్ మిగతా 6లో..



పీఎన్‌బీఎస్‌లో రద్దీ

రైళ్లు, విమానాలు రద్దీ

రైల్వే అధికారులు దాదాపు 58 సంక్రాంతి ప్రత్యేక రైళ్లు నడుపుతున్నారు. సంక్రాంతి ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టిన గంటలోనే టికెట్ల రిజర్వేషన్ అయిపోతోంది. రిజర్వేషన్ దొరకని వారు ప్రైవేట్ బస్సులు, కార్లు, క్యాబ్‌లపై ఆధారపడుతున్నారు. ఎన్నడూ లేనంతగా విజయవాడ రైల్వేస్టేషన్‌లోని పది ప్లాట్‌ఫాంలు కిటకిటలాడాయి. గన్నవరంలోని విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో కూడా తీవ్ర రద్దీ నెలకొంది. దాదాపు 48 విమాన సర్వీసులు నూరుశాతం ఆక్యుపెన్సీతో నడిచాయి. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి విజయవాడ వచ్చే వారితో విమానాశ్రయం కిటకిటలాడింది.

బియ్యం మాయం కేసులో ముగిసిన పోలీస్ కస్టడీ

ఏ4ను అధిక సమయం ప్రశ్నించిన పోలీసులు

- మిల్లు వద్దకు తీసుకెళ్లి వివరాల సేకరణ
- బియ్యం కొన్న ఐదుగురిపై త్వరలో కేసు నమోదు
- హైకోర్టు ఆదేశాల మేరకు నిందితులు మళ్లీ జైలుకు

మచిలీపట్నం, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : మాజీమంత్రి పేర్ని నాని గోడౌన్‌లో బియ్యం మాయం కేసులో రిమాండ్‌లో ఉన్న మేనేజర్ మానస్‌తేజ, మిల్లు యజమాని బొర్రా బాలాంజనేయులు, లారీడ్రైవర్ బోట్ల మంగారావును పోలీసులు శనివారం కస్టడీలోకి తీసుకుని విచారించారు. మచిలీపట్నం సబ్‌జైలు నుంచి మచిలీపట్నం తాలూకా పోలీస్‌స్టేషన్‌కు శనివారం ఉదయం 10 గంటల సమయంలో తీసుకొచ్చారు. ఆర్‌పేట సీఐ ఏసుబాబు, సీఐలు నిందితులను విచారించారు. ఏ4గా ఉన్న మిల్లు యజమాని బాలాంజనేయులును ఎక్కువసేపు విచారించారు. పెడనలోని బాలాంజనేయులు నడుపుతున్న మిల్లు వద్దకు తీసుకెళ్లి.. అక్కడి పత్రాలను, ఇతరత్రా రికార్డులను తనిఖీ చేశారు. విచారణ ముగిశాక ముగ్గురు నిందితులను న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. అనంతరం వారిని సబ్‌జైల్లో అప్పగించారు. శనివారం రాత్రి ఏఎస్పీ వీవీ నాయుడు తాలూకా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి బియ్యం మాయం కేసులో కస్టడీలోకి తీసుకున్న నిందితులను విచారించిన తీరు, ఈ కేసులో పురోగతి, తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. బియ్యం విక్రయించడంలో కీలకపాత్ర పోషించిన మిల్లు యజమాని బాలాంజనేయులు ఖాతా నుంచి మానస్‌తేజ బ్యాంకు ఖాతాకు గతంలో రూ.23 లక్షలు జమ అయినట్లు గుర్తించగా, శనివారం మిగతా 6లో..

మల్లవల్లిపై మరో ముందడుగు

- యుద్ధప్రాతిపదికన రోడ్లు, విద్యుత్, మౌలిక సదుపాయాల పనులు
- పరిశ్రమల స్థాపనపై పెట్టుబడిదారులతో 'ఏపీఐఐసీ' సమావేశం
- అగ్రిమెంట్లు చేసిన నెలలోనే యూనిట్లు నెలకొల్పుతామన్న పెట్టుబడిదారులు

8లో

బుక్ ఫెస్టివల్‌లో డిప్యూటీ సీఎం



ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న పుస్తక మహోత్సవాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శనివారం సందర్శించారు. స్టేడియంలో ఏర్పాటు చేసిన ప్రతి స్టాల్‌కు వెళ్లి పుస్తకాలను పరిశీలించారు. సుమారుగా రూ.3 లక్షల విలువ చేసే తెలుగు సాహిత్యం, అనువాద సాహిత్యం, నిఘంటువులను కొనుగోలు చేశారు.



8లో

ఆంధ్రజ్యోతి
కార్ అండ్ బైక్ రేస్



జనవరి నెల కూపన్ నంబర్ - 1

పాఠకుని పూర్తి పేరు : ....
డోర్ నెంబరు : ....
వీధి పేరు : ....
గ్రామం / పట్టణం : ....
మండలం : ....
జిల్లా : ....
పోస్టల్ పిన్‌కోడ్ : ....
ఫోన్ నంబర్ : ....

నాలుగు నెలల్లో ఆంధ్రజ్యోతి డ్రాలో ఇది జనవరి నెల మొదటి కూపన్ ఈ కూపన్‌లో మీ అడ్రస్ పూర్తి చేసి ఈ నెలలో ఇచ్చే మూడు కూపన్లను ఒక సెట్‌గా చేసి మీ వద్దనే ఉంచి రెండు నెలలు అయిన తర్వాత మొత్తం 6 కూపన్లను రెండు సెట్లుగా చేసి 2025 మార్చ్ నెల 10వ తేది నాటికి ఈ క్రింది అడ్రస్‌కు పోస్ట్ ద్వారా కాని, స్వయంగా కాని అందచేయవలెను.

నోట్ : సెట్‌గా కాకుండా విడిగా పంపిన కూపన్లు చెల్లవు.
* చట్ట ప్రకారం నిబంధనలు వర్తించును.



కూపన్లు పంపవలసిన చిరునామా
ఆంధ్రజ్యోతి కార్యాలయం : సర్వేనెం. 70/1-2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా - 521107.
సర్క్యులేషన్ మేనేజర్ : 9985411604,
డి.జి.యం : 9885821929, బి.యం : 9985411234

అవనిపై హరివిల్లు

విజయవాడలో సందడిగా 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' ముత్యాల ముగ్గుల పోటీల ఫైనల్స్



ప్రథమ బహుమతి గెలుచుకున్న తమిళనాడు మహిళ

కడప, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు ద్వితీయ బహుమతులు

11 మందికి కన్సొలేషన్ బహుమతులు

బహుమతులు ప్రదానం చేసిన హోంమంత్రి అనిత



ఫైనల్స్‌లో ముగ్గులు వేస్తున్న పోటీదారులు (ఇన్‌సెట్‌లో) పోటీదారులతో కలిసి జ్యోతి వెలిగిస్తున్న జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ

ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు.. గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్‌వారి పర్‌ఫెక్ట్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) ఫైనల్స్ శనివారం ఘనంగా జరిగాయి. విజయవాడలోని నారా చంద్రబాబు నాయుడు కాలనీలోని బ్యాడ్మింటన్ కోర్టులో నిర్వహించిన ఈ పోటీల్లో రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాలతో పాటు తమిళనాడు, కర్ణాటక విజేతలు కలిపి మొత్తం 15 మంది పాల్గొన్నారు. ప్రథమ బహుమతిని కె.భార్గవి (తమిళనాడు) సొంతం చేసుకోగా, మూడు ద్వితీయ బహుమతులను రమ్య (కడప), సావిత్రి (తూర్పు గోదావరి), వేణుభార్గవి (పశ్చిమ గోదావరి) సొంతం చేసుకున్నారు. మిగిలిన 11 మంది కన్సొలేషన్ బహుమతులు అందుకున్నారు. బహుమతుల ప్రదానోత్సవానికి హోంమంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా విచ్చేయగా, ఉమ్మడి కృష్ణా జిల్లాపరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ జ్యోతి వెలిగించి ఫైనల్స్ పోటీలను ప్రారంభించారు. ఏపీ సెంట్రల్ డెస్క్ ఇన్‌చార్జి టి.సురేష్, న్యూస్ ఎడిటర్ కె.నాగసుధాకర్, విజయవాడ యూనిట్ మేనేజర్ వి.మురళీ తదితరులు పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా అబ్బూరి రత్నలక్ష్మి, సూరపనేని ఉషారాణి వ్యవహరించారు.

- ఆంధ్రజ్యోతి, విజయవాడ









ద్వితీయ బహుమతులు అందుకుంటున్న రమ్య (కడప), సావిత్రి (తూర్పు గోదావరి), వేణుభార్గవి (పశ్చిమ గోదావరి).. (కుడి నుంచి ఎడమకు), ముగ్గులు పరిశీలిస్తున్న మంత్రి అనిత





కన్సొలేషన్ బహుమతులు అందుకుంటున్న పి.జ్యోతి (శ్రీకాకుళం), ఎం.రాజు (విజయనగరం), నాగమల్లేశ్వరి (కృష్ణా), డి.ఉష (నెల్లూరు), కవిత (ప్రకాశం), ఏ.సునీత (గుంటూరు), జి.శ్రీలక్ష్మీ (కర్నూలు), ఎస్.రమ్యకృష్ణ (అనంతపురం), రెడ్డిరాణి (చిత్తూరు), ఏ.సంతోషి (విశాఖపట్నం), రోహిణి (కర్ణాటక). చిత్రంలో ఏపీ సెంట్రల్ డెస్క్ ఇన్‌చార్జి టి.సురేష్, న్యూస్ ఎడిటర్ కె.నాగసుధాకర్, విజయవాడ యూనిట్ మేనేజర్ వేమూరి మురళీ, న్యాయనిర్ణేత అబ్బూరి రత్నలక్ష్మి

ఓబన్న పోరాటం భావితరాలకు స్ఫూర్తి


- స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న జయంతి కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ



వడ్డె ఓబన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

కృష్ణలంక, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న పోరాటం భావితరాలకు స్ఫూర్తి మార్గమని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వడ్డె ఓబన్న జయంతి నిర్వహించారు. ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఓబన్న పోరాటానికి సముచిత గుర్తింపునిచ్చి, ఆయన స్ఫూర్తిని ముందుతరాలకు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వడ్డె ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వడ్డె ఓబన్న పేద రైతులు, గ్రామస్థుల హక్కులు కాపాడేందుకు, వారికి న్యాయం చేసేందుకు బ్రిటీష్ వారిపై పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, ఇన్‌చార్జి బీసీ సంక్షేమ అధికారి కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఘంటసాలలో రాష్ట్రస్థాయి పూటీ లాగుడు పోటీలు



పోటీల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు బండి, అయినపూడి

ఘంటసాల, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సంబరాల్లో భాగంగా డాక్టర్ గొర్రెపాటి నవనీత కృష్ణ మెమోరియల్ ఆధ్వర్యంలో ఈ నెల 13, 14 తేదీల్లో ఘంటసాలలో రాష్ట్ర స్థాయి ఒంగోలు జాతి వృషభ రాజముల పూటీ లాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బండి పరాత్పరరావు, అయినపూడి భాను ప్రకాష్ తెలిపారు. శనివారం ఈ పోటీల కరపత్రాలను ఆవిష్కరించారు. 13న న్యూ జూనియర్స్ విభాగంలో, 14న జూనియర్స్, సీనియర్స్ విభాగంలో పోటీలు ఉంటాయన్నారు. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారధి, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు హాజరవుతారని తెలిపారు.

వ్యాన్ ఢీకొని ద్విచక్ర వాహనదారుడి మృతి

కృత్తివెన్ను, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనాన్ని వ్యాన్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన యండపల్లి గ్రామంలో శనివారం జరిగింది. ఎస్‌ఐ పైడిబాబు తెలిపిన వివరాల ప్రకారం.. పెన్నమదిబ్బ గ్రామానికి చెందిన తిరుమలశెట్టి ప్రభాక రరావు (60) బైక్‌పై బంటుమిల్లి వెళ్తుండగా, యండపల్లి వద్ద ఎదురుగా వస్తున్న వ్యాన్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ప్రభాకరరావు తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఘటనాస్థలంలో ప్రభాకరరావు మృతదేహం

కోడి పందేలకు సర్వం సిద్ధం!

- పులిగడ్డ, ఘంటసాలలో ఇండోనేషియా తరహా రింగ్ పందేలు!
- సూరంపల్లి, మాదలవారిగూడెం మధ్య భారీ సెట్టింగ్‌లు, వీఐపీ గ్యాలరీ
- ఎనికేపాడు, రామవరప్పాడులో క్యాసినో, నైట్ క్లబ్ డాన్సులకు ఏర్పాట్లు!

భారీ ప్రైజ్ మనీతో రింగ్ పందేలకు రెడీ



పులిగడ్డలో జాతీయ రహదారి పక్కన బరిని సిద్ధం చేస్తున్న నిర్వాహకులు

అవనిగడ్డ, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): ఇండోనేషియాలో నిర్వహించే కోడి పందేలను తలపించేలా అవనిగడ్డ నియోజకవర్గంలో రింగ్ పందేలను వేసేందుకు నిర్వాహకులు సమాయత్త మవుతున్నట్లు సమాచారం. పందేల బరిలోకి పది కోళ్లను ఒకేసారి వదిలి వాటిలో చివరిగా మిగిలే పందెం కోడికి రూ.10 లక్షల భారీ బహుమానాన్ని ఇచ్చేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేయడంతో ఈ పందేల్లో పాల్గొనేందుకు పందేపు రాయుళ్లు, తిలకించేందుకు ప్రజలు ఉత్సాహం చూపుతున్నారు. పులిగడ్డ సమీపంలో ఏర్పాటు చేసిన కోడిపందేల బరిలో ఆదివారం సాయంత్రం ఈ రింగ్ పందేలను ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఘంటసాల మండలంలోని ఓ బరిలో కూడా ఇదే తరహా రింగ్ పందేలకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. రింగ్ పందేల కోసం ఇప్పటికే తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో పందేపు రాయుళ్లు నియోజకవర్గానికి తరలివచ్చారు. అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మండలాల్లో నాలుగేసి బరులు, మోపిదేవి, చల్లపల్లి మండలాల్లో రెండేసి, ఘంటసాలలో మూడు బరులకు అనుమతులు వచ్చినట్లు ప్రచారం జరుగుతుండగా, రాజకీయ నేతల ఒత్తిడితో చల్లపల్లిలో మరో బరి వచ్చే అవకాశం ఉందని సమాచారం.

బేరాలు కుదిరాయి.. బరులు రెడీ అయ్యాయి

ప్రసాదంపాడు, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): విజయవాడ రూరల్ మండలంలోని ఎనికేపాడు, రామవరప్పాడు ఫ్లైఓవర్ సమీపంలో సంక్రాంతి సంబరాలకు కోడి పందేల బరులన్నీ సిద్ధమయ్యాయి. క్యాసినో దగ్గర నుంచి నైట్ క్లబ్ డాన్సుల వరకు అన్నీ ఏర్పాట్లు నిర్వాహకులు చేసేస్తున్నారని సమాచారం. బరుల నిర్వహణను స్థానిక చోటా మోటా నాయకుల నుంచి బడా నాయకుల వరకు పరిశీలిస్తున్నారు. జేబులో రూపాయి ఖర్చు లేకుండా సిండికేట్‌గా ఏర్పడ్డారు నిర్వాహకులు. ఒకరికి స్టాల్స్ మీద వచ్చే ఆదాయం.. మరొకరికి పందేల్లో వాటా.. ఇంకొకరికి జూదంలో వచ్చే వాటా... ఇలా వాటాలు వేసుకుని మరీ రంగంలోకి దిగారు. బరులకు కావాల్సిన షామియాన ఖర్చు అంతా ఒకరికి అప్పగించారు. అతను బరుల దగ్గరకి వచ్చే వాహనాలపై పార్కింగ్ ఫీజు వసూలు చేసుకునేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. రామవరప్పాడు బరిలో 'లోన బయట' ఆట నిర్వహణకు ఓ వ్యక్తి రూ.15 లక్షలు చెల్లించి నడుపుకునేలా ఒప్పందం చేసుకున్నారని సమాచారం. ఇలా ప్రతి బరిలోనూ ఆదాయం కింద రూ. 3 కోట్ల నుంచి 5 కోట్ల వరకు నిర్వహణదారులకు చేకూరుతుందని అంచన. రామవరప్పాడులో సుమారు 15 ఎకరాల్లో, ఎనికేపాడులో 20 ఎకరాల్లో బరుల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఎనికేపాడులో ఏసీ హాలు అంటూ ఓ పెద్ద షెడ్డును నిర్మిస్తున్నారు. మరోవైపు పెద్ద స్టేజ్‌తో నిర్మాణం చేపట్టారు. ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇవి కాకుండా చిన్నచిన్న బరులు సిద్ధం చేస్తున్నారు. కోడి పందేల ముసుగులో క్యాసినోకు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో పోలీసులు బరుల వైపు చూడటం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

'మైలవరం'లో ముమ్మరంగా ఏర్పాట్లు

ఇబ్రహీంపట్నం, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): మైలవరం నియోజకవర్గంలోని మైలవరం, రెడ్డిగూడెం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం, విజయవాడ రూరల్ మండలాల్లో కోడి పందేల బరులను సిద్ధం చేస్తున్నారు. కొండపల్లి టీచర్ కాలనీ, ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్స్ వద్ద బరుల వద్ద ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. కొండపల్లి శాంతినగర్ వద్ద జాతీయ రహదారికి ఆనుకొని కోడి పందేల ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.

సూరంపల్లిలో క్యాసినో!



గన్నవరం, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలో కోడి పందేలకు బరులను సిద్ధం చేస్తున్నారు. సూరంపల్లి, మాదలవారిగూడెం మధ్య వెంచర్‌లో భారీ సెట్టింగ్‌లు వేస్తున్నారు. రోడ్డుపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఫొటోలతో పాటు కూటమి నేతల ఫొటోలతో భారీ స్వాగత ద్వారాన్ని ఏర్పాటు చేశారు. అక్కడ సుమారు రూ.కోటికి పైగా ఖర్చుతో గుడారాలు, భారీ టెంట్లు ఏర్పాటు చేస్తున్నారు. రూ.లక్షల్లో పందేలు జరుగుతాయని చెబుతున్నారు. క్యాసినో కూడా పెడుతున్నట్లు సమాచారం. గోపవరపుగూడెం, వీఎన్‌పురం కాలనీ, చెంచుల కాలనీ, తెంపల్లి గ్రామంలో బరులను సిద్ధం చేస్తున్నారు.

అంపాపురం బరిపై పోలీసుల దాడి

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): అంపాపురంలో ఏర్పాటు చేస్తున్న కోడిపందేల బరిపై సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం ఆకస్మికదాడి చేశారు. వేసిన టెంట్లను తొలగించడంతో పాటు సామాగ్రిని స్వాధీనం చేసుకుని వీరవల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

పుంజుకున్నాయ్

(5వ పేజీ తరువాయి)

బరులు ఏర్పాటు చేస్తామని నిర్వహకులు ఘంటాపథంగా చెబుతున్నారు.

- ✔ మచిలీపట్నంలోని మేకావానిపాలెం, గోపువానిపాలెం, శ్రీనివాసనగర్, గోకవరం, రుద్రవరం తదితర ప్రాంతాల్లో బరులు ఏర్పాటు చేస్తున్నారు. రుద్రవరంలో కోడి పందేలు నిర్వహించే శిబిరం వద్ద ముగ్గుల పోటీల నిర్వహణ ముసుగులో ఏర్పాట్లు చేస్తున్నారు.
- ✔ పెడన నియోజకవర్గంలోని తోటమూల, కొంకేపూడి, బంటుమిల్లి మండలం పెదతుమ్మిడి, అర్తమూరులో కోడిపందేల శిబిరాలను ఏర్పాటు చేశారు. బంటుమిల్లిలో రాత్రిపూట కూడా పేకాట శిబిరం నిర్వహించేందుకు అంతా సిద్ధం చేశారు. గూడూరు మండలం గూడూరు-పెడన రహదారి వెంబడి, పోసినవారిపాలెంలో బరులు సిద్ధమయ్యాయి.
- ✔ అవనిగడ్డ నియోజవర్గంలోని పులిగడ్డ, పులిగడ్డపల్లెపాలెం, అవనిగడ్డ, ఎడ్లంక, బందలాయి చెరువుతోపాటు చల్లపల్లి మండలం నడకుదురు, ఘంటసాల మండలం పాపవినాశనం గ్రామాల్లో కృష్ణా కరకట్టకు దిగువన బరులు నిర్మించారు. మోపిదేవి మండలంలో రెండు, నాగాయలంక, కోడూరు మండలాల్లో నాలుగు చొప్పున ఏర్పాటు చేశారు. బరుల వద్ద పేకాట, గుండాట నిర్వహిస్తామని నిర్వాహకులు ప్రచారం చేస్తున్నారు. విదేశాల్లో మాదిరిగా గ్రూప్ పందేలను నిర్వహించనున్నారు. ఈ నియోజకవర్గంలో మొత్తం 19 శిబిరాలు ఏర్పాటు కావడం గమనార్హం.
- ✔ పామర్రు నియోజకవర్గంలోని పామర్రు మండలం కొత్తపెదమద్దాలి, పెదపారుపూడి మండలం యలమర్రు, పమిడిముక్కల మండలం కపిలేశ్వరపురం, హనుమంతపురం, మొవ్వ మండలం కోసూరు, భట్లపెనుమర్రు, తోట్లవల్లూరు మండలం గరికపర్రు, కొమ్మమూరు, వల్లూరుపాలెం, తోట్లవల్లూరులో బరులు భారీగా వెలిశాయి. పోలీసులు వద్ద అనుమతులు తీసుకున్న నిర్వాహకులు వారు తెరపైకి రాకుండా రూ.లక్షల్లో బేరాలుపెట్టి వేరే వ్యక్తులకు విక్రయించేస్తున్నారు.

బియ్యం మాయం కేసులో ముగిసిన పోలీస్ కస్టడీ

(5వ పేజీ తరువాయి)

విచారణలో రూ.27 లక్షలుగా నిర్ధారించార. ఈ గోడౌన్ నుంచి జిల్లాకు చెందిన ఐదుగురు వ్యాపారులు బియ్యం కొన్నట్లుగా నిర్ధారణ కాగా, వీరిపై కేసు నమోదు చేసిన అనంతరం పూర్తి వివరాలను వెల్లడిస్తామని ఆర్‌పేట సీఐ ఏసుబాబు తెలిపారు.

ఎందుకీ జాప్యం

బియ్యం మాయం కేసులో పోలీసుల వ్యవహారశైలి కొండను తవ్వి ఎలుకను పట్టినట్టుగా ఉంది. 378 టన్నుల బియ్యం మాయమైన కేసును త్వరితగతిన ఛేదించకుండా, పోలీసులు కావాలనే జాప్యం చేశారనే విమర్శలు వస్తున్నాయి. నిందితుల నుంచి నిజాలు రాబట్టడంలో కావాలనే కాలయాపన చేశారని టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ కేసును ఇలాగే సాగదీసి, నీరుగార్చేస్తారనే ప్రచారం మచిలీపట్నంలో జరుగుతోంది.

ఒకటే రద్దీ

(5వ పేజీ తరువాయి)

నుంచి వచ్చిన, హైదరాబాద్‌వైపు వెళ్లే ప్రయాణికులతో పీఎన్‌బీఎస్ కిటకిటలాడింది. అధికారులు పకడ్బందీగా రద్దీని తగ్గించే ప్రయత్నం చేశారు. మొత్తం మీద శనివారం 500 ఫైబడి బస్సులు నడిపారు. రద్దీ పెరుగుతుండటంతో ఇతర జిల్లాల ఆర్టీసీ అధికారులతో పీఎన్‌బీఎస్ డీసీటీఎం సమన్వయం చేసుకుంటున్నారు. విజయవాడ నుంచి ఏలూరు, కాకినాడ, రాజమండ్రికి పెద్ద సంఖ్యలో బస్సులు నడిచాయి. రాజమండ్రి సెక్టార్‌కు శనివారం మధ్యాహ్నం 3 గంటల నాటికి రికార్డు స్థాయిలో 105 బస్సులు నడిచాయి. ఉభయగోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాలకు వెళ్లే వాహనాలతో పొట్టిపాడు, కలపర్రు టోల్‌ప్లాజాల వద్ద వాహనాల రద్దీ నెలకొంది.

ప్రత్యామ్నాయంగా విజయవాడ బైపాస్

పండగ రద్దీ ప్రభావం విజయవాడ నగరంపై పడింది. దీంతో పోలీసు అధికారులు నిర్మాణంలో ఉన్న విజయవాడ బైపాస్ మీదుగా తాత్కాలికంగా వాహనాలను దారి మళ్లించారు. దీనివల్ల నగరంపై కొంత రద్దీ తగ్గింది. హైదరాబాద్ నుంచి నేరుగా ఏలూరు, భీమవరం, నర్సాపూర్, నిడదవోలు, రాజమండ్రి, కాకినాడ వైపుగా వెళ్లే వాహనాలను గొల్లపూడి బైపాస్ జంక్షన్ నుంచి ఇన్నర్ రింగ్‌రోడ్డు మీదుగా కండ్రిక ప్రధాన రోడ్డుకు, అక్కడి నుంచి విజయవాడ వెస్ట్ బైపాస్‌కు మళ్లించారు. సూరంపల్లి-సింగ్‌నగర్ రోడ్డు నుంచి కూడా విజయవాడ వెస్ట్ బైపాస్ మీదుగా వాహనాలను డైవర్షన్ చేశారు. కొన్ని వాహనాలను నూజివీడు మీదుగా హనుమాన్ జంక్షన్ వరకు మళ్లించారు.

బ్రాయిలర్ ధరలు


అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	112,120, 131
చికెన్ విత్ స్కిన్	210
చికెన్ స్కిన్‌లెస్	220

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 515

ఆత్మశుద్ధితో పరమాత్మ దర్శనం

ఉయ్యూరు, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : ఆత్మశుద్ధితో పరమాత్మ స్వరూపాన్ని దర్శించ వచ్చని దత్తపీఠాధిపతి గణపతి సచిదా నంద స్వామిజీ అన్నారు. స్వామీజీ పర్యటనలో భాగంగా శనివారం గండిగుంటలో అనఘాసమేత దత్త దిగంబర క్షేత్రానికి విచ్చేసి శ్రీచక్రపూజ, భక్తులకు అనుగ్రహభాషణ చేశారు. ఈ సందర్భంగా విష్ణుమూర్తి అవతారాలు, విశేషాలు తెలియజేశారు. స్వామీజీకి భక్తులు ఘనస్వాగతం పలికారు.దత్త దిగంబర రాగసాగర కార్యక్రమం ఆదివారం నిర్వహించనున్నట్లు గణపతి సచ్చిదానంద జ్ఞానబోధ ట్రస్ట్ బాధ్యులు తెలిపారు.


శ్రీచక్రపూజ చేస్తున్న గణపతి సచిదానంద స్వామీజీ

పాడిపరిశ్రమ బలోపేతానికి కృషి

మినీగోకులం షెడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

ఉంగుటూరు, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : పాడిపరిశ్రమ బలోపేతానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగంగానే మినీగోకులాల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా ఉపాధి నిధులతో మండలంలోని ఆత్కూరులో నిర్మించిన మినీగోకులం షెడ్డును ఆయన స్థానిక అధికారులు, కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2014-19 మధ్యకాలంలో టీడీపీ ప్రభుత్వం మినీగోకులాలను ప్రారంభించిందని, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని నిర్లక్ష్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాడిపరిశ్రమపై ప్రత్యేకదృష్టిపెట్టి మినీగోకులాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టిందన్నారు. పాడిపరిశ్రమను అభివృద్ధి చేసేందుకు కృషి చేసిన మహనీయుడు కాకాని వెంకటరత్నం కృష్ణాజిల్లా వాసి కావడం మనందరికీ గర్వకారణమన్నారు. ఆయన హయాంలోనే పాలకేంద్రాలు ఏర్పాటయ్యాయని, కృష్ణామిల్క్‌యూనియన్ ఆవిర్భావానికి ఆయనే కారకుడని యార్లగడ్డ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూతపాటి ఎస్తేరమ్మ, పార్టీ నాయకులు అట్లూరి రామ్‌కిరణ్, తాతినేని సుజన్‌బాబు, ఆళ్ల గోపాలకృష్ణ, చిరుమామిళ్ల సూర్యం, మూల్పూరి సాయి కళ్యాణి, ఎంపీడీవో ఈ.సత్యకుమార్, డాక్టర్లు ఎం.బాలకృష్ణ, ఎస్.నాగార్జున, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తుందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. అంపాపురంలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన 3మినీ గోకులాలను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దయాల రాజేశ్వరరావు, ఆళ్ల గోపాలకృష్ణ, తెలుగు మూల్పూరి సాయికళ్యాణి, ఎంపీడీవో జోగేశ్వరరావు, ఏపీవో అశోక్‌కుమార్, ఏఈ జయరాజు, విద్యుత్‌శాఖ ఏఈ మురళీకృష్ణ, నూరెడ్డి బెనర్జీ, మేడేపల్లి రమ, పుట్టా సురేష్, చలసాని శ్రీనివాసరావు, కలపాల సూర్యనారాయణ, మొవ్వా వెంకటేశ్వరరావు, డీసీ చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, కొల్లూరి చంద్రకాంత్, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.


ఆత్కూరులో మినీ గోకులం షెడ్డు ప్రారంభించి ఆవులకు పచ్చిమేత తినిపిస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, టీడీపీ నాయకులు

అభయాంజనేయస్వామి ఆలయ
ఈవోగా మూర్తి బాధ్యతల స్వీకరణ

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : హనుమాన్ జంక్షన్‌లో ప్రసిద్ధి చెందిన అభయాంజనేయస్వామి దేవస్థానానికి పితాని తారకేశ్వర వీర వెంకట సత్యనారాయణమూర్తి నూతన ఈవోగా పదవీ బాధ్యతలను శనివారం స్వీకరించారు. తూర్పు గోదావరి జిల్లాలోని ద్రాక్షారామం, భీమేశ్వరస్వామి దేవస్థానం నుంచి బదిలీపై ఆయన ఇక్కడికి వచ్చారు. భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు సేవలకు అధిక ప్రాధాన్యతనిస్తామని ఈవో మూర్తి తెలిపారు.


బాధ్యతలు స్వీకరిస్తున్న ఈవో మూర్తి

విద్యార్థినికి మానవత ఆర్థికసాయం

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : విద్యాభివృద్ధికి మానవత సేవా సంస్థ ఎల్లప్పుడూ చేయూత నందిస్తుందని రాష్ట్ర కన్వీనర్ మారు బోయిన కోటేశ్వరరావు తెలిపారు. హనుమాన్‌జంక్షన్ మానవత కార్యాలయంలో ఇంజనీరింగ్ విద్యార్థిని చలసాని దీక్షితకు శనివారం ఆర్థిక సాయం అందజేశారు. ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతున్న దీక్షితకు రూ.7,500 చెక్కును మానవత సభ్యుల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జయరామచంద్రరావు, కార్యదర్శి గణేష్, సత్యనారాయణ, రాజేశ్వరరావు, రాఘవేంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

మర్లపాలెం బైపాస్‌పై రోడ్డు ప్రమాదం

● పలువురికి తీవ్ర గాయాలు

గన్నవరం, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మర్లపాలెం బైపాస్‌పై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు కాగా, కారు నుజ్జునుజ్జయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అమలాపురానికి చెందిన శివప్రసాద్ హైదరాబాద్‌లో స్థిరపడ్డాడు. సంక్రాంతి సెలవులు కావటంతో సొంత ఊరికి భార్య పిల్లలు, బామ్మర్దితో కలిసి బయలుదేరాడు. మర్లపాలెం బైపాస్ రోడ్డుకు రాగానే ఎదురుగా వచ్చిన మరో కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ఉన్నవారికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను పిన్నమనేని ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


ఉప్పలూరులో కోడిపందేం బరులను ధ్వంసం చేస్తున్న పోలీసులు

కోడిపందేల బరులపై పోలీసుల దాడి

కంకిపాడు, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ మురళీకృష్ణ అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో కోడి పందేలు, జూదం శిబిరాలపై శనివారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మురళీకృష్ణ మాట్లాడుతూ, కంకిపాడు సర్కిల్ పరిధిలో కోడి పందేలు, జూదం శిబిరాలు ఏర్పాటు చేస్తే సహించేది లేదన్నారు. కంకిపాడు, గొడవర్రు, ఉప్పలూరు, ఈడుపు గల్లు, నెప్పల్లి గ్రామాల్లో పర్యటించి కోడిపందెం శిబిరాలపై దాడులు నిర్వహిం చామన్నారు. ఎస్సై తాతాచార్యులు, ఎస్సై అనీల్, సిబ్బంది పాల్గొన్నారు.

పెనమలూరు : సంక్రాంతి పండుగ సందర్భంగా పండుగ ముసుగులో కోడిపందేలు, పేకాట నిర్వహించే ఎటువంటి వ్యక్తులనైనా ఉపేక్షించబోమని పెనమలూరు సీఐ వెంకటరమణ హెచ్చరించారు. పేకాటకు, కోడిపందేల నిర్వహణకు ఎటువంటి అనుమతులు లేవని పందేల ముసుగులో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై రౌడీషీట్లు తెరుస్తామని హెచ్చరించారు.

భార్యపై కుర్చీతో దాడి.. చికిత్స పొందుతూ మృతి

గన్నవరం, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): మద్యానికి బానిసైన భర్త భార్యను విచక్షణ రహితంగా కొట్టడంతో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందిన సంఘటన మండలంలోని పామర్తినగర్‌లో చోటుచేసుకుంది. సీఐ బీవి శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. పామర్తినగర్‌కు చెందిన దగాని వరప్రసాద్ భార్య, ఇద్దరు పిల్లలతో అదే ప్రాంతంలో అద్దెకు ఉంటున్నాడు. మొదట లారీ డ్రైవర్ అయిన వరప్రసాద్ ఇప్పుడు టాటా ఏస్ నడుపుతున్నాడు. మద్యానికి బానిసై భార్య సుమలతను తరచూ కొట్టేవాడు. ఈ నేపథ్యంలో ఈ నెల 2వ తేదీన ఇంట్లో ఉన్న కుర్చీతో దాడి చేయడంతో స్పృహ తప్పిపడి పోయింది. ఇంటి ఓనర్ చూసి బంధువులకు చెప్పడంతో వారు వచ్చి పిన్నమనేని ఆస్పత్రికి చికిత్స కోసం తీసుకువెళ్లారు. అక్కడ చికిత్స పొందుతున్న ఆమెను 5వ తేదీ అర్ధరాత్రి భుజాల మీద వేసుకుని ఇంటికి తీసుకువెళ్లాడు. ఉదయం ఆమె బంధువులు ఆస్పత్రికి వెళ్లగా జరిగిన సంఘటనను సిబ్బంది వివరించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి విషమించడంతో బంధువులు విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. 9న గన్నవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సుమలత మృతదేహానికి శనివారం పోస్టుమార్టం నిర్వహించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ శివప్రసాద్ తెలిపారు.

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలపై ప్రజలను కలుపుకుని పోరాటం చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని కృష్ణాజిల్లా డీసీసీ అధ్యక్షుడు గొల్లు కృష్ణ సూచించారు. బాపులపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆళ్ల సాంబశివరావు ఆధ్వర్యంలో శని వారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ప్రధాన కార్యదర్శి నండూరి శ్రీనివాస రావు, మహిళా అధ్యక్షురాలు తమలం ఝాన్సీరాణి, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు షేక్ చాంద్ బాషా, యువత నాయకుడు కత్తి వెంకీ, తట్టి నాగేశ్వరరావు, మద్దాల నాగేశ్వరరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


చోడవరంలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

క్రమ పద్ధతిలో రోడ్ల అభివృద్ధి

సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలోని అన్ని మండలాల గ్రామాల్లో వైసీపీ ప్రభుత్వంలో ధ్వంసమైన అన్ని రోడ్లను ఒక క్రమ పద్ధతిలో అభివృద్ధి చేసుకొందామని స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పేర్కొనారు. శనివారం చోడవరంలో ఇటీవల పూర్తయిన ప్రధాన మార్గంలోని సీసీ రోడ్డును ఆయన ప్రారంభించి మాట్లాడారు. 36 లక్షల వ్యయంతో రెండువందల మీటర్ల పొడవునా నిర్మించిన ప్రధాన రోడ్డుతో ప్రజల ఇబ్బందులు కొంత వరకు తీరతాయని తెలిపారు. పెనమలూరు నుంచి చోడవరం బీటీ రోడ్డును త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కోయ ఆనంద్‌ప్రసాద్, కలపాల శ్రీధర్, సర్పంచి కాకర్ల వెంకటరత్నం, దొండపాటి సురేష్, కలతోటి రామకృష్ణ, చాగర్లమూడి శివప్రసాద్, తిరుమల మల్లికార్జునరావు, నెప్పల్లి హరీష్, చోడవరపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



గ్రామాలకు వచ్చే వారితో జంక్షన్ జాం

● జాతీయ రహదారిపై చీమలబారుల్లా వాహనాలు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : స్కూళ్లకు సెలవులు ఇవ్వడం, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు శని, ఆదివారాలు కలిసి రావడంతో సొంత గ్రామాలకు బయలుదేరి వచ్చే వారితో హనుమాన్‌జంక్షన్ కూడలి ట్రాఫిక్‌లో చిక్కుకుపోయింది. జాతీయ రహదారిపై వందలాది వాహనాలు బారులను తలపిస్తూ శనివారమే రద్దీ పెరిగింది. తెలంగాణా రాష్ట్రాల నుంచి గన్నవరం తదితర ప్రాంతాలకు వచ్చే వారు ఖమ్మం, కొల్లూరు మీదుగా హనుమాన్‌జంక్షన్ ద్వారా వెళ్లడంతో మునుపెన్నడూ చూడని విధంగా వాహనాలు బారులు తీరాయి.


దివ్యపూజాబలిని సమర్పిస్తున్న ఫాదర్‌ప్రవీణ్‌కుమార్

తంబి ధన్యజీవితం అందరికీ ఆదర్శం

ఉంగుటూరు, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : బ్రదర్ జోసఫ్ తంబి దేవునియందు అపారమైన భక్తి విశ్వాసములను కలిగి జీవించాడని, కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా అందరినీ దేవుని బిడ్డలుగా భావించి సమదృష్టితో ఆదరించి, గౌరవించాడని, ఆయన ధన్యజీవితం అందరికీ ఆదర్శమని ఏలూరు మేత్రాసనం జానంపేట వియాన్ని కాలేజి ఓఎఫ్‌ఎం కపూచిన్ రెక్టర్ రెవ.ఫాదర్ గోపు ప్రవీణ్‌కుమార్ ఉద్బోధించారు. తంబి తిరునాళ్ల సందర్భంగా పెదఅవుటపల్లి తంబి పుణ్యక్షేత్ర ప్రాంగణంలో జరుగుతున్న నవదిన ప్రార్థనలు శనివారం 8వ రోజుకు చేరుకున్నాయి. సాయంత్రం ప్రధాన యాజకులుగా హాజరైన ఫాదర్ ప్రవీణ్‌కుమార్ తొలుత దివ్యపూజాబలిని సమర్పించి దేవుడు మానవజాతిని తనపోలికలతో సృజించెను అనే అంశంపై బోధించారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువులు రెవ.ఫాదర్ గోపు అభిలాష్, సహాయక గురువులు పాల్గొన్నారు.

డాక్టర్ జ్యోతి సేవలు ఎనలేనివి

ఉయ్యూరు, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : వైద్యురాలు, సంఘసేవకురాలు, మానవతావాది సిరిపురపు జ్యోతి సేవలు ఎనలేనివని రాష్ట్ర విజ్ఞాన కేంద్రాల బాధ్యుడు, ఎంబీ విజ్ఞాన కేంద్రం కన్వీనర్ పిన్నమనేని మురళి అన్నారు. జ్యోతి ప్రథమ వర్ధంతి పురస్కరించుకుని కాటూరులో శనివారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంత సంపాదించినా సంతృప్తి చెందక మరింత సంపాదించాలన్న ప్రస్తుత సమాజంలో తన యావదాస్తిని విజ్ఞాన కేంద్రాల నిర్మాణంతో పాటు చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎందరికో సహాయం చేయడం ఆమె నిస్వార్థ సేవకు తార్కాణమన్నారు. కోసూరి శివనాగేంద్రం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ట్రస్టు అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖరరావు, నీరజ, ట్రెజరర్ స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

ఏజీ అండ్ ఎస్‌జీఎస్‌లో సంక్రాంతి సంబరాలు

ఉయ్యూరు, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : ఏజీ అండ్ ఎస్‌జీఎస్ కళాశాల తెలుగు శాఖ, సాంస్కృతిక విభాగం, ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శనివారం సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. ఉయ్యూరు వాకర్స్ అసోసి యేషన్ అధ్యక్షుడు కె సాంబశివరావు, నూకల సాంబశివరావు, కళాశాల ప్రిన్సిపాల్ శివనాథ్, ప్రత్యేక అధికారి సత్యనారాయణ, అధ్యాపకులు ఎంఎల్ఎస్ కుమారి, కిరణ్మయి, అపర్ణ, స్వర్ణలత పాల్గొన్నారు.


ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు





ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 09240, 99854 11733, 99854 09286

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234

ఆంధ్రజ్యోతి
డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

FLAT FOR SALE

» తాడేపల్లిలో కొత్తగా కన్‌స్ట్రక్షన్ చేయబడ్డ 4 BHK ఫ్లాట్ (4300 Sft) 2nd ఫ్లోర్‌లో, పడమర ఫేస్, 2 కార్ల పార్కింగ్ సౌకర్యంతో అమ్మకమునకు కలదు. ✆ 92464 95388
AJB- 438

» కానూరులో, PVP సిద్ధార్థ కాలేజ్ & శ్యామ్ రాక్ ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర శ్రీ మహేశ్వర టవర్స్‌లో E/F, 2 BHK (1300 S.ft) ఫ్లాట్ 43 లక్షలకు అమ్మకం. 5th ఫ్లోర్, లిఫ్ట్, Car పార్కింగ్, జనరేటర్ కలదు. 4 yrs Old : 98661 49659
AJB- 6089

» విజయవాడ సిటీ సెంటర్‌లో నిర్మల హైస్కూల్ (Nirmala High School) కి 100 అడుగులు దూరం, బెంజ్ సర్కిల్ (Benz Circle) కి 3 నిమిషాల వాకింగ్‌లో 2వ అంతస్తు అపార్ట్‌మెంట్ అమ్మకానికి కలదు. Very Reasonable Price ✆ 93476 22999
AJB- 225611

» గొల్లపూడి ఒన్ సెంటర్ పోస్టాఫీసు రోడ్డులో గ్రూప్ హౌస్ ఫస్ట్ ఫ్లోర్, నార్త్ ఫేసింగ్ 2BHK అమ్మబడును. 2వీలర్ పార్కింగ్. 25 లక్షలు మాత్రమే ✆ 96666 94418
AJB- 36

» సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, నందమూరి నగర్, మారుతి కార్ల షోరూం వెనుక, షిర్డిసాయి హైట్స్‌లో ఫుల్లీ ఫర్నీషింగ్ 3BHK ఫ్లాట్స్ Total Plinth 1431 sft, 4th Floor, 2 Flats E/F, W/F, Ready to Occupy, 53 లక్షలు, బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకం. సెల్: 98492 42413
AJB-225672

PLOT FOR SALE

» కేసరిపల్లి To సావారిగూడెం నందు ఇల్లు కట్టుకోవటానికి అనుకూలంగా ఉన్న Plots కలవు. చ.గ. రూ. 7,500/-. సంప్ర. 93469 18356
AJB - 748

» విజయవాడ - హైదరాబాద్, నేషనల్‌హైవే నందు, హైవేకు కేవలం 1 కి.మీ., దూరంలో కంచికచర్ల మం. పేరకలపాడు గ్రామం వద్ద, తూర్పు ముఖం గల 300 చ.గజాల ఇంటి స్థలం, 100శాతం పూర్తి వాస్తుతో గజం కేవలం రూ. 7,500/- మాత్రమే. వివరాలకు సంప్ర: కృష్ణమూర్తి: 91779 63096. బాబురావు: 94927 27611
AJB- 225608

⇒ బెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ! మీ పెట్టుబడికి ఇదే సరైన సమయం ! రాజధాని అమరావతి కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తాడికొండ క్రాస్ రోడ్స్ దగ్గర పొన్నెకల్లు నందు 40 ఎకరాల APCRDA అప్రూవ్ గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ నందు ప్రీమియర్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు. సంప్ర॥ 95736 25599.
AJG-357

TO-LET COMMERCIAL

» సూరంపల్లి - నూజివీడు రోడ్డులో ALEAP ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో 8,400 S.Ft. 3 ఫ్లోర్స్ బిల్డింగ్ కమర్షియల్ లిఫ్ట్‌తో గోడౌన్స్‌కు అద్దెకు సంప్ర. 94401 74206, 98854 61108
AJB - 225441

» విజయవాడ, బావాజీపేట, 1st లైన్, BRTS రోడ్డుకు దగ్గర, శ్రీకీర్తి ఫైనాన్స్ బిల్డింగ్‌లో 2nd ఫ్లోర్ నందు 1350 S.ft. విత్ ఫర్నీచర్, క్యాబిన్, లిఫ్ట్ సౌకర్యములతో ఆఫీస్ కోసం అద్దెకు కలదు. 9246922778, 9908308167
AJB - 6059

» హాస్టల్: 1st & 2nd ఫ్లోర్స్ 12 బెడ్‌రూమ్స్ విత్ ఎటాచ్డ్ బాత్‌రూమ్స్ చుట్టుగుంట VJA BSNL ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర అద్దెకు కలదు. ✆ 94905 11849
AJB -225663

TO-LET

» Deepthi Rentals, VJAలో ఇళ్ళు, అపార్ట్‌మెంట్స్‌లు, ఆఫీసులు, గెస్ట్‌హౌస్‌లు, గోడౌన్లు అద్దెకు కావాలన్నా - ఇవ్వాలన్నా ✆ 99088 27518
AJB -388

» కృష్ణలంక, గుండుకోటయ్య వీధి, SBI రోడ్‌లో పూర్తి ఫర్నిచర్‌తో A/C రూమ్స్, GFలో 4 రూమ్స్ ఆఫీసులకు, గోడౌన్‌కు, ఫ్యామిలీస్‌కు నెలవారి అద్దెకు. సంప్ర: 83099 04493
AJB- 787

LOANS

» విద్యా సంస్థల అభివృద్ధి కొరకు స్థిరాస్థి హామి (Deposit of Title Deed of Memorandum) పై దీర్ఘకాలిక లోన్ 10 శాతము సాలుసరి చక్ర వడ్డీకి కావలెను. ప్రతినెల వడ్డీ చెల్లించబడును. బెజవాడ రాజారావు హైస్కూల్, అరవింద వీధి, విద్యాధరపురం, VJA-12. సెల్:89859 17897, 94402 80263
AJB - 225423

ఫర్నిచర్స్ అమ్మకం

» సిటీ ఫర్నిచర్స్, 6 1/2 బీరువా రూ. 7,000/-కే 6 x 4 మంచం + పరుపుతో రూ. 6,800/- కే డైనింగ్ టేబుల్ + 4 కుర్చీలు రూ. 7,500/-కే, 4 x 2 ఆఫీస్ టేబుల్ రూ. 3,500/- కే బరువ్ రాక్ 6 x 3 రూ. 1600/- కే డ్రెస్సింగ్ టేబుల్ స్టూల్ తో రూ. 3,000/-కే. న్యూ హోటల్ బలపురం స్వీట్ ఎదురు, తాళ్ మ్యూజికల్స్ ప్రక్కన, రామారావువీధి, గాంధీనగర్, VJA-3. ✆ 99661 09136
AJB - 225670

బిల్డింగ్ అమ్మకము

⇒ Commercial Building for sale : విజయవాడ సిటీ, పటమట ఏరియాలో, మీ సేవ ఎదురు పడమర ఫేసింగ్ చ.గ. 165లు గల కమర్షియల్ కాంప్లెక్స్, 2 ఫ్లోర్స్ అమ్మబడును. సంప్ర॥ 98669 06657
AJG-1229

బిల్డింగ్ అద్దెకు కావలెను

» 30,000 చ.అ. గల భవనం విజయవాడ పరిసర ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల మైనారిటీ బాలికల హాస్టల్ కొరకు అద్దెకు కావలెను. సంప్ర. సెల్ : 87126 25036
AJB - 225759

ఇల్లు అమ్మకము

» ప్రసాదంపాడులో 56 చ.గ. స్థలములో G+2 బిల్డింగ్, గ్రౌండ్ ఫ్లోర్‌లో 3 షాపులు, 28000/- అద్దె వచ్చు బిల్డింగ్ అమ్మకమునకు కలదు. రేటు : 55 లక్షలు. సెల్ : 76720 94576
AJB - 115

» 85000/- అద్దె వచ్చు బిల్డింగ్ G+3 + PENT HOUSE E/F ప్రసాదంపాడులో అమ్మకమునకు కలదు. రేటు : 3.25 Cr. సంప్ర. సెల్ : 76720 94576
AJB - 114

⇒ విజయవాడ, రాయనపాడు కల్పతరువు ఉడా వెంచర్ నందు గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ 200 గు॥ల ఈస్ట్ ఫేసింగ్ ఇల్లు అమ్మకానికి కలదు. సంప్ర॥ 94410 77354.
AJG-204078

అమ్మకము



⇒ శ్రీచైతన్య, నారాయణ, భాష్యం స్కూల్స్‌కి సమీపంలో, మహాదేవపురం కాలనీ ప్రక్కన, విజయవాడ కానూరు మాణిక్య నగర్, 2వ లైన్‌లోని పంచవటి గృహసముదాయంలో SF-2, డోర్ నంబరు 14-701 అమ్మకానికి కలదు. సంప్రదించాల్సిన ఫోను నంబరు : 94926 14540.
AJG-204039

రియల్ ఎస్టేట్

⇒ మంగళగిరి NRI హాస్పిటల్ వెనుక గ్రేటర్ కమ్యూనిటీ 2,3 BHK & 4 BHK లగ్జరీ జిమ్ టాప్ ఫ్లోర్ స్విమ్మింగ్ పూల్, స్పా, సూపర్ మార్కెట్, చిల్డ్రన్ పార్క్‌తో ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. సంప్రదించండి. 90520 75666, 91334 56258
AJG-204402

WANTED

» LIC ఏజెంట్స్, బ్రోకర్స్, రియల్ ఎస్టేట్స్, ఉద్యోగులు ఎవరైనా మాకు రోజూ 1 గంట పని చేసే పార్ట్ టైమ్ ఏజెంట్స్ కావలెను. నెలకు మంచి ఆదాయం. సంప్ర సెల్: 9848356777, 9347090425
AJB-225607

» New 3 bhk, 1800 sqft, ready to occupy, deluxe flats with full wood work and aminities near to mahanadu road, HT line road ✆ 94405 28023.
AJB - 400

» విజయవాడ మెట్రోపాలిటన్ హోటల్ వారికి స్టాఫ్ కావలెను. ఎలక్ట్రీషియన్, సివిల్ సూపర్‌వైజర్/ఇంజనీర్, ప్లంబర్, చైనీస్ చెఫ్, హౌస్ కీపింగ్ బాయ్స్, సెక్యూరిటీ గార్డు, ఆకర్షణీయమైన జీతం. సంప్ర: ✆ 72888 85598
AJB- 1227

» ఏ బాదరబందిలేని వితంతువు వయస్సు 40-50 సం.ముల మధ్య ఇంటిలో వుండి ఇంటి పని, వంటపని చేయుటకు కావలెను. సంప్ర. సెల్ : 80089 75044
AJB - 225693

» విజయవాడ మొగల్‌రాజపురం నందు ఇంటి పని, వంటపని 12 గం.లు చేయగల హిందూ M/F మ్యారీడ్ / అన్ మ్యారీడ్ వర్కర్స్ కావలెను. మరియు 24 గం.లు వర్క్ చేయటకు Female కావలెను మరియు డ్రైవర్, సూపర్‌వైజర్ M/F కావలెను. సంప్ర. సెల్: 8341715255, 9390259994
AJB - 225691

★ వరంగల్‌లో హాస్టల్‌లో వంట చేయుటకు భార్యాభర్తలు కావలెను. వసతి కల్పించబడును. సం॥ ప్ర॥ 8074465703, 9849038142
AJW-14294

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
GST 5% Extra
బ్లాక్ & వైట్ 4 లైన్ల ప్రకటన రూ॥ 290/- ప్రతి అదనపు లైనుకు రూ. 40/- కలర్ 30% EXTRA
1 టౌన్ : 99854 09286, పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777 మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733, గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240



పుస్తకమహోత్సవంలో ఏర్పాటు చేసిన స్టాల్‌లో పుస్తకాన్ని చదువుతున్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్



భారత రాజ్యాంగం పుస్తకావిష్కరణలో పాల్గొన్న జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఎం.గేయానంద్, ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు



తల్లడిల్లే తల్లి వేరు పుస్తకావిష్కరణలో పాల్గొన్న సినీగేయ రచయిత రసరాజు, విజయ్‌కుమార్ తదితరులు

రాజ్యాంగంపై చర్చ జరగాలి

- 'భారత రాజ్యాంగం' పుస్తకావిష్కరణలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఎం.గేయానంద్

విజయవాడ కల్చరల్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): దేశాన్ని మరింత ఆధునిక దేశంగా మార్చేందుకు రాజ్యాంగంపై చర్చ జరగాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఎం.గేయానంద్ అన్నారు. పుస్తక మహోత్సవంలో శనివారం ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు రచించిన 'భారత రాజ్యాంగం' పుస్తకాన్ని, రాం ప్రదీప్ రాసిన 'విస్మృత మహనీయులు' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. దేశంలో అన్ని గొంతుకలు వినబడాలని, అన్ని అభిప్రాయాలు వెల్లడించేందుకు, చర్చలు జరిగేందుకు తగిన వాతావరణాన్ని నెలకొల్పాలని ఆయన ఆకాంక్షించారు. రాజ్యాంగం ప్రజలకే సర్వాధికారాలు ఇచ్చిందని, వారి హక్కులూ, బాధ్యతలు వారికి అర్థమయ్యేందుకు లక్ష్మణరావు రచన ఉపయోగపడుతుందన్నారు. రాజ్యాంగంలో ప్రతిపాదించిన మౌలిక విలువలు, సూత్రాల అమలు అనుమానాస్పదంగా మారిందని రచయిత లక్ష్మణరావు అభిప్రాయపడ్డారు. మరో రచయిత రాం ప్రదీప్ మాట్లాడుతూ చరిత్రలో కీలకపాత్ర పోషించిన మహనీయులు అనేక కారణాల వల్ల మరుగునపడటం విషాదకరమన్నారు. యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మనిషిని మేలు కొల్పేదే కవిత్వం

- 'తల్లడిల్లే తల్లి వేరు' పుస్తకావిష్కరణలో సినీగేయ రచయిత రసరాజు

మనిషిలో చైతన్యాన్ని కలిగించి మేలు కొల్పేదే అసలైన సాహిత్యమని సినీగేయ రచయిత రసరాజు వ్యాఖ్యానించారు. పుస్తకం మహోత్సవంలో శనివారం మల్లెతీగ మాసపత్రిక నిర్వహణలో సరికొండ నరసింహారాజు రచించిన తల్లడిల్లే తల్లి వేరు పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. డాక్టర్ గుమ్మా సాంబశివరావు పుస్తకాన్ని సమీక్షించారు. నరసింహారాజు తన కవిత్వంలో తెలుగు భాషలో కొన్ని కొత్త పదబంధాలను సృష్టించారన్నారు. ఆధునిక కవిత్వంలో సరికొండ ఒక కొత్త వాక్యం అని సభాధ్యక్షుడు ఘంటా విజయ్ కుమార్ అన్నారు. నరసింహారాజు తన కవిత్వంతో సమాజంలో అరుణ పతాకం ఎగరేశారని విరసం బాధ్యుడు అరసవల్లి కృష్ణ అన్నారు. పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షుడు గోళ్ల నారాయణరావు, విశ్రాంత తహసీల్దార్ కూరపాటి కోటంరాజు, మల్లెతీగ కలిమిశ్రీ పాల్గొన్నారు.

వేదాలు నేటికీ చర్చనీయాంశాలే

వేల సంవత్సరాల క్రితం వేదాలు ఏర్పడినప్పటికీ నేటికీ చర్చనీయాంశాలేనని రెంటాల శ్రీవెంకటేశ్వరరావు అన్నారు. పుస్తక మహోత్సవంలో విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ పుస్తకాలను ఆయన ఆవిష్కరించారు. రుగ్వేద 'యథార్థ దర్శనం', 'వెలుతురు', 'స్వప్నసాగరం' 'ఈ గులాబీకి ముళ్లు లేవు' పుస్తకాలను ఆవిష్కరించాక ఆయన మాట్లాడారు. వేదాలు అపౌరుషేయాలు కానప్పటికీ వాటిలోని సౌందర్యాన్ని, ప్రకృతికి సంబంధించిన అవగాహననూ కాదనలేమన్నారు. సమాజశాస్త్ర అధ్యయనానికి కావాల్సిన సమాచారమంతా పుష్కలంగా ఉందన్నారు. నేడు పూజిస్తున్న దేవతలెవరూ వేదాల్లో లేరన్నారు. వేదాలు అధ్యయనం చేస్తున్నవారిలో, గౌరవిస్తున్నవారిలో చాలామందికి వాటి అర్థం తెలియదన్నారు. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ సంపాదకుడు గడ్డం కోటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు. గుమ్మా సాంబశివరావు 'వెలుతురు' పుస్తకాన్ని సమీక్షించారు. కథా సౌందర్యానికి సంబంధించిన నియమాలను వివరిస్తూ, రసరాజుగారి కథాసంపుటిలో ఆ లక్షణాలున్నాయని విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎండీ ఇంతియాజ్ అహ్మద్ తెలిపారు. రచయిత రసరాజు. గుజ్జు చెన్నారెడ్డి, తాటి శ్రీకృష్ణ, విశాలాంధ్ర మేనేజరు మనోహర్‌నాయుడు పాల్గొన్నారు.



విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ ఆధ్వర్యంలో రుగ్వేద యథార్థ దర్శనం, వెలుతురు పుస్తకాల ఆవిష్కరణ

జీవితానుభవానికి అక్షర రూపం..'జీవితం- ఒక అవగాహన'

జీవితానుభవాన్ని అక్షరరూపంగా మలిచిన గ్రంథమే జీవితం - ఒక అవగాహన అని పోలవరపు కోటేశ్వరరావు సాహితీ సమితి అధ్యక్షుడు గోళ్ల నారాయణరావు అన్నారు. పుస్తకమహోత్సవంలో జమ్ముల చౌదరయ్య రచించిన జీవితం-ఒక అవగాహన పుస్తకావిష్కరణ సభకు ఆయన అధ్యక్షత వహించారు. జీవితాన్ని తనదైన కోణంలో పరిశీలించి, తర్వాత తరాలకు అవగాహన కల్పించడం కోసం జమ్ముల చౌదరయ్య చేసిన కృషిని ప్రశంసించారు. గ్రంథాన్ని డాక్టర్ గుమ్మా సాంబశివరావు సమీక్షించారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు జీవిత అనుభవాన్ని రంగరించి వ్యక్తిత్వ వికాసం మీద పుస్తకం రాశారని, సమాజానికి కావాల్సిన సమాచారాన్ని సంపూర్ణంగా అందించారని ఆయన పేర్కొన్నారు. సమాజంపై స్పష్టమైన అవగాహన ఉన్న వ్యక్తి జమ్ముల చౌదరయ్య అని అంబేడ్కర్ యూనివర్సిటీ స్పెషల్ ఆఫీసర్ వెలగా జోషి పేర్కొన్నారు. వీబీఎఫ్‌ఎస్ గౌరవాధ్యకుడు బెల్లపు బాబ్జి, రచయిత జమ్ముల చౌదరయ్య, వీబీఎఫ్‌ఎస్ అధ్యక్షుడు కె.లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

శతకాలు సంస్కృతికి దర్పణాలు

- సినీ రచయిత రసరాజు



విజయవాడ కల్చరల్: తెలుగు సాహిత్య ప్రపంచంలో రసరాజుకు ఒక మంచి పేజీ ఉంది. ఆయన పూర్తి పేరు రంగినీని సత్యనారాయణరాజు(రసరాజు). 1943లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పాశర్లపూడిలంకలో జన్మించిన ఆయన జూనియర్ అకౌంట్స్ అధికారిగా వృత్తి నిర్వహించినప్పటికీ, సాహిత్యంపై అపారమైన ఆసక్తితో ఎంతో సాహిత్య సృష్టి చేశారు. పుస్తక ప్రదర్శనకు వచ్చిన ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. శతకాలు సంస్కృతికి దర్పణాలన్నారు. అవి మనిషి ఎలా పురోగమించాలో చెబుతున్నాయన్నారు. ప్రభుత్వం పాఠ్య పుస్తకాల్లో వాటిని ప్రవేశపెట్టాలన్నారు. తనను సినిమా పరిశ్రమకు జగ్గయ్య పరిచయం చేశారని, మోహన్‌బాబుతో జరిగిన పరిచయంతో చినుకు రాలితే చిగురు నవ్వదా, అందమైన వెన్నెలలోన అచ్చ తెలుగు పడుచువలె వంటి పాటలు రాశానని తెలిపారు. మద్రాస్ మ్యూజిక్ అకాడమీ నుంచి కళాసాగర్ అవార్డు వచ్చిందన్నారు. అనేక పద్యాలు, సంగీతరూపకాలు రాశానన్నారు. తెలుగు తోరణంలో గోంగూర నుంచి గోవిందుని వరకు రాసిన సంగీత రూపకానికి గజల్ శ్రీనివాస్ గాత్రాన్ని అందించారని, అమెరికాలోని నాట్స్ వేదికపై ప్రదర్శించగా మంచి పేరు తెచ్చిపెట్టిందని పేర్కొన్నారు. కవితలు, కాలమ్స్, గజల్స్ నానీలు రాశానని, రసభారతి, వేదిక, రసకలశం, కొమ్మ-రెమ్మ ప్రసిద్ధి చెందాయని తెలిపారు. వేదిక కృతి 2003లో నన్నయ భట్టారక పీఠం అవార్డు ప్రదానం చేసిందన్నారు.



నచ్చిన పుస్తకాన్ని ఎంచుకుంటున్న పుస్తకప్రియులు

మల్లవల్లిపై మరో ముందడుగు

- యుద్ధప్రాతిపదికన రోడ్లు, విద్యుత్తు, మౌలిక సదుపాయాల పనులు
- పరిశ్రమల స్థాపనపై పెట్టుబడిదారులతో 'ఏపీఐఐసీ' సమావేశం
- అగ్రిమెంట్లు చేసిన నెలలోనే యూనిట్లు నెలకొల్పుతామన్న పెట్టుబడిదారులు

అమరావతి, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): మల్లవల్లిలోని బహుళ ఉత్పత్తుల పారిశ్రామిక పార్కు(మోడల్ ఇండస్ట్రియల్ పార్కు)లో పరిశ్రమలు నెలకొల్పే దిశగా మరో ముందడుగు పడింది. గత ఐదేళ్లు జగన్ సర్కారు వేధింపుల కారణంగా యూనిట్లు నెలకొల్పకుండా వారు వదిలేసిన సంగతి తెలిసిందే. గత జూన్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ ఈ పారిశ్రామికవాడకు మంచి రోజులు వచ్చాయి. సమస్యలను పరిష్కరించడంతోపాటు త్వరలోనే పరిశ్రమలను ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. పారిశ్రామికవాడలో దాదాపు 150 ఎకరాల విస్తీర్ణంలో 349 మంది పారిశ్రామికవేత్తలకు పాత ధరల ప్రకారం అంటే ఎకరం రూ.16.50 లక్షలకే కేటాయించేందుకు అక్టోబరులోనే రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అంతేకాకుండా స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ పథకం కింద మల్లవల్లి పారిశ్రామికవాడలో మౌలిక సదుపాయాల కల్పన పనులకు రూ.1,000 కోట్ల రుణానికి ప్రభుత్వం హ్యాండ్ హోల్డింగ్ ఇచ్చింది. దాంతో మల్లవల్లి పార్కులో పారిశ్రామికాభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. పరిశ్రమలు నెలకొల్పేందుకు మౌలిక సదుపాయాల కల్పన పనులను ఏపీఐఐసీ అధికారులు దగ్గరుండి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయిస్తున్నారు. ఇప్పటికే రోడ్లు, విద్యుత్తు లైన్ల నిర్మాణ పనులు దాదాపు పూర్తికావచ్చాయి. దీంతో వీలైనంత త్వరగా పరిశ్రమలను కూడా నెలకొల్పేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. మల్లవల్లి ఇండస్ట్రియల్ పార్కులో ప్లాట్లు పొందిన పారిశ్రామికవేత్తలందరితో ఏపీఐఐసీ అధికారులు శనివారం విజయవాడలో సమావేశం నిర్వహించారు. ఏపీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రచన, చీఫ్ ఇంజినీర్ సీతారాం, విజయవాడ జోనల్ మేనేజరు బాబ్జీ సమావేశానికి హాజరయ్యారు. మల్లవల్లి పారిశ్రామిక పార్కులో కేటాయించిన ప్లాట్లలో వెంటనే పరిశ్రమలను నెలకొల్పేందుకు సిద్ధం కావాలని పారిశ్రామికవేత్తలను వారు కోరారు. పాత ధరలకే ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసి అగ్రిమెంట్లు చేసిన వెంటనే పరిశ్రమలు నెలకొల్పేందుకు సిద్ధంగా ఉన్నామని మల్లవల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్, ఎస్‌ఏపీ ఇండస్ట్రియల్ అసోసియేషన్, నవ్యాంధ్ర ఇండస్ట్రీస్ అసోసియేషన్, మల్లవల్లి స్మాల్ అండ్ మీడియం ఇండస్ట్రీస్ అసోసియేషన్ల ప్రతినిధులు తెలిపారు. అసోసియేషన్ల తరఫున జీఎన్‌బీ చౌదరి, సాయికిషోర్, పున్నయ్య, ఆనందరావు, శ్రీనివాస్, వెంకటేశ్వరరావు మాట్లాడారు. గతంలో తాము సమర్పించిన డీపీఆర్‌లను ఐదేళ్లలో చోటుచేసుకున్న మార్పులకు అనుగుణంగా మార్పులు, చేర్పులు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు. పరిశీలిస్తామని ఏపీఐఐసీ అధికారులు హామీ ఇచ్చారు.

వచ్చే నెల నుంచే యూనిట్లు నెలకొల్పే పనులు

ఏపీఐఐసీ అధికారులు తమకు ప్లాట్లు అప్పగించి అగ్రిమెంట్లు వెంటనే పూర్తి చేస్తే వచ్చే నెల నుంచే యూనిట్లను నెలకొల్పేందుకు పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాం. ఏడాదిలోగానే అన్ని యూనిట్లను నెలకొల్పి ఉత్పత్తి ప్రారంభించేలా మల్లవల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ తరఫున చూస్తాం. ఈ పార్కులో దాదాపు 150 ఎకరాల్లో 292 మంది పారిశ్రామికవేత్తలు రూ.960 కోట్ల పెట్టుబడితో వివిధ పరిశ్రమలను నెలకొల్పేందుకు తగిన కార్యాచరణ ప్రణాళిక సిద్ధంగా ఉంది. పరిశ్రమల ద్వారా 8,600 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ప్రభుత్వానికీ ఆదాయం సమకూరుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమస్యలను పరిష్కరించి పాత రేట్ల ప్రకారం మళ్లీ భూములు కేటాయించేలా చర్యలు తీసుకున్నారు. మేముకూడా ఆయనకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం.

\- జీఎన్‌బీ చౌదరి, మల్లవల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి

రేపటి నుంచి జోసఫ్ తంబి తిరునాళ్ల

- అన్ని ఏర్పాట్లు చేశాం: రెక్టర్ రెవరెండ్ ఫాదర్ పాలడుగు జోసఫ్

ఉంగుటూరు, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): పెదఅవుటపల్లిలోని సుప్రసిద్ధ కతోలికా పుణ్యక్షేత్రంలో ఈనెల 13నుంచి 15వరకు(మూడురోజుల పాటు) బ్రదర్ జోసఫ్ తంబి 80వ వర్ధంతి మహోత్సవాల(తిరునాళ్ల)ను నిర్వహించనున్నారు. ఆ మూడురోజులూ భక్తులు ప్రశాంత వాతావరణంలో దైవదర్శనం చేసుకుని తిరిగి క్షేమంగా ఇళ్లకు చేరేలా, ఉత్సవాలు సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేశామని తంబి పుణ్యక్షేత్రం రెక్టర్ రెవరెండ్ ఫాదర్ పాలడుగు జోసఫ్ తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని తాగునీరు, శానిటేషన్, విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా ఏర్పాట్లు చేశామన్నారు. స్థానిక రైల్వేస్టేషన్లో నాలుగు ఎక్స్‌ప్రెస్‌రైళ్లు ఆగేలా, అన్ని ఆర్టీసీ డిపోలనుంచి బస్సు సర్వీసులు నడిపేలా ఆయాశాఖల ఉన్నతాధికారుల నుంచి అనుమతి తీసుకున్నామన్నారు.

అభివృద్ధికి ఆనవాళ్లుగా గ్రామాలు

- కూటమి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో మారనున్న రూపురేఖలు
- పరిటాల 'పల్లె పండుగ'లో ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి సత్యకుమార్‌యాదవ్

కంచికచర్ల, జనవరి 11(ఆంధ్రజ్యోతి): 'కూటమి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో గ్రామాల రూపురేఖలు మారిపోతాయి. అభివృద్ధికి ఆనవాళ్లుగా నిలుస్తాయి. ప్రతి రోడ్డూ సిమెంట్ రోడ్డుగా మారుతుంది. పల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పనకు మొదటి విడతగా రూ.4,500 కోట్లు కేటాయించాం.' అని ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి సత్యకుమార్‌యాదవ్ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి శ్రమిస్తున్నారని, భారీగా నిధులు తెస్తున్నారని ఆయన తెలిపారు. పరిటాల పంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం నిర్వహించిన జిల్లాస్థాయి పల్లె పండుగ కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. వైసీపీ అరాచక పాలన వల్ల గాడి తప్పిన వ్యవస్థల్ని ఆరు నెలల్లో సీఎం చంద్రబాబు సరిదిద్దారని, వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌తో కలిసి ఆక్సిజన్ ఇచ్చి నిలబెట్టారని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తెలిపారు. పరిటాలకు రైల్వేస్టేషన్, లాజిస్టిక్ హబ్ మంజూరైందని, హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి ఆరు వరుసల రోడ్డుగా అభివృద్ధి చెందుతోందని ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) తెలిపారు. జిల్లాలో 523 గోకులం షెడ్ల నిర్మాణానికి రూ.12 కోట్లు కేటాయించినట్టు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఎన్ఎస్పీ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు, కోగంటి బాబు, ఆర్డీవో బాలకృష్ణ, పశుసంవర్ధకశాఖ జేడీ హనుమంతరావు, డీపీఎం లావణ్య కుమారి, డీఎంహెచ్‌వో సుహాసిని, డ్వామా పీడీ రాము పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్, వేదికపై ఎంపీ కేశినేని చిన్ని, విప్ తంగిరాల సౌమ్య, కలెక్టర్ లక్ష్మీశ

త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్, 'తల్లికి వందనం'

'త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడుతుంది. 20 లక్షల ఉద్యోగాల నియామకానికి సన్నాహాలు చేస్తున్నాం. తల్లికి వందనం పథకం త్వరలో అమలవుతుంది. అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకూ రూ.20వేలు, జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందిస్తాం. మహిళలకు ఆరోగ్య పరీక్షలు చేయిస్తాం. ఎన్టీఆర్ ఆరోగ్యసేవ కింద రూ.25 లక్షల వరకు వైద్య సేవలు పొందొచ్చు. పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతి పనులు చురుగ్గా సాగుతున్నాయి. త్వరలో ప్రారంభం కానున్న ఔటర్ రింగు రోడ్డు పనులతో అభివృద్ధి జెట్ స్పీడుతో ముందుకెళుతోంది.'అని సభలో మంత్రి సత్యకుమార్‌యాదవ్ పేర్కొన్నారు.

శ్మశానభూమిని ఎస్టీపీకి కేటాయించాం

- తహసీల్దార్ మనోహర్

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

జగ్గయ్యపేట, జనవరి 11(ఆంధ్రజ్యోతి): చిన్నేటి ఒడ్డున శ్మశాన భూమి కబ్జా అవుతోందంటూ శనివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై తహసీల్దార్ మనోహర్ స్పందించారు. చిన్నేటి పక్కన ప్రస్తుతం ఆక్రమిస్తున్న భూమి ఆర్‌ఎస్ నెం.259/1లో 56 సెంట్లు, 261లో 10 సెంట్లు ఉందని మొత్తం స్థలాన్ని పురపాలకసంఘం ఏర్పాటుచేయబోయే మురుగు నీటి శుద్ధిప్లాంట్‌కు కేటాయిస్తూ గత ఏడాది డిసెంబరు 24న నందిగామ ఆర్డీవో ద్వారా ప్రతిపాదనలు పంపితే కలెక్టర్ లక్ష్మీశ ఆమోదించారని తెలిపారు. కొద్ది రోజుల్లోనే ఆ భూమిని పురపాలకసంఘానికి అధికారికంగా స్వాధీనం చేస్తామన్నారు. ఆ భూమిలో నిర్మాణాలు లేదని, చదును చేసినట్టు ఉందన్నారు. పురపాలకసంఘం అందులో ఎస్టీపీ పనులు చేసుకునేంతవరకు ఫెన్సింగ్ వేసి బోర్డు పెట్టుకోవాలని కోరతామన్నారు.

సోనోవిజన్‌లో స్ర్కాచ్ కార్డు స్కీమ్

వన్‌టౌన్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సందర్భంగా వినియోగదారులు ఎంతగానో ఆదరించి, అభిమానించిన స్ర్కాచ్ కార్డు స్కీమ్‌ను ప్రారంభిస్తున్నట్లు సోనోవిజన్ మేనేజింగ్ పార్టనర్ పి.భాస్కర్‌మూర్తి తెలిపారు. శనివారం విజయాటాకీసు సెంటర్ సోనోవిజన్ విజయప్లాజాలో విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడారు. ఈ స్కీమ్‌లో ప్రతి రూ.2వేల కొనుగోలుతో స్ర్కాచ్ కార్డు ఉంటుందని ఇందులో రూ.100 నుంచి రూ.లక్ష వరకు తక్షణ నగదు బహుమతిలో మినిమం ఆరు శాతం, ఇంకా ఎక్కువ రాయితీని పొందొచ్చని తెలిపారు. అన్ని పెద్ద కంపెనీల నుంచి ఎల్‌ఈడీ, వాషింగ్‌మెషీన్లు, రిఫ్రిజిరేటర్లు, ఏసీలు, మొబైల్స్ ల్యాప్‌టాప్‌లు, గృహోపకరణాలు విస్తృత శ్రేణిలో తమ షోరూమ్‌లో లభిస్తున్నాయన్నారు. ప్రత్యేక క్యాష్ బ్యాక్ ఆఫర్లలో రూ.26వేలు, 22.5 శాతం వరకు లబ్ధి ఉంటుందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అందరికన్నా తక్కువ ధరలు, నమ్మకమైన సేవలు అందిస్తున్న అతి పెద్ద ఎలక్ర్టానిక్ స్టోర్ తమదన్నారు. పెద్ద కంపెనీల గృహోపకరణాలు కొత్త మోడళ్ల అందుబాటులో ఉన్నాయన్నారు. సంక్రాంతి డిస్కౌంట్ సేల్‌లో వడ్డీగాని, డీబీడీ లేకుండా ఫైనాన్స్ సౌకర్యం ఉందన్నారు. అందరికన్నా తక్కువ ధరలు, నమ్మకమైన సర్వీసుతో అందిస్తామని వినియోగదారులకు హామీ ఇస్తున్నామన్నారు.

మెకానిక్‌ను బూటుకాలితో తన్నిన హెడ్ కానిస్టేబుల్

- ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు..ఆలస్యంగా వెలుగులోకి



ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అశోక్

విద్యాధరపురం, జనవరి 11(ఆంధ్రజ్యోతి): భవానీపురం సీసీఎస్ విభాగంలో పనిచేసే ఓ హెడ్ కానిస్టేబుల్ అత్యుత్సాహం ప్రదర్శించాడు. బుల్లెట్ వాహనం చోరీ చేశాడనే ఆరోపణపై స్టేషన్‌కు వచ్చిన రాణిగారితోటకు చెందిన మెకానిక్ అశోక్‌ను బూటు కాలితో తన్నాడు. అశోక్ స్పృహ తప్పి కిందపడి అనారోగ్యానికి గురికావటంతో అతని వెంట వెళ్లిన ముగ్గురు స్నేహితులు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాణిగారితోట విజయకృష్ణ థియేటర్ సమీపంలో రెడపంగు అశోక్(29) కుటుంబ సభ్యులతో ఉంటున్నాడు. కృష్ణలంక పోస్టాఫీసు దగ్గరలోని ఎం హోటల్ పక్కన మెకానిక్ షెడ్డు నిర్వహిస్తున్నాడు. రెండు నెలల క్రితం విద్యాధరపురం అంబేడ్కర్ రోడ్డులోని ఓ వ్యక్తి బుల్లెట్‌ను రిపేరు చేయించుకున్నాడు. బుల్లెట్ పాత తాళం తొలగించి, కొత్తది వేసి అతనికి అశోక్ ఇచ్చాడు. కొత్త తాళాల్లో ఒకటి బుల్లెట్ యజమానికి ఇవ్వడం మరచిపోయాడు. ఫోన్ ద్వారా తన వద్ద మరొక తాళం ఉందని సందేశం పంపించాడు. ఈ క్రమంలో డిసెంబరు 27వ తేదీ ఉదయం 8 గంటలకు ఇంటి ముందు పార్కింగ్ చేసిన బుల్లెట్ చోరీ అయింది. యజమాని భవానీపురం పోలీసు స్టేషన్‌లో ఆరోజే ఫిర్యాదు చేశాడు. అశోక్‌కు సీసీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ఫోన్ చేసి బుల్లెట్ దొంగిలించావు, వెంటనే భవానీపురం పోలీసుస్టేషన్‌కు రమ్మన్నాడు. తాను స్నేహితులతో కలిసి శ్రీశైలం స్వామి దర్శనానికి వెళ్లానని అశోక్ చెప్పడంతో హెడ్ కానిస్టేబుల్ ఫోన్‌లోనే అసభ్యకరంగా మాట్లాడి, బెదిరించాడు. మరునటిరోజు వస్తామని చెప్పినా వినకుండా దూషించాడు. శ్రీశైలం నుంచి 28వ తేదీ సాయంత్రం అశోక్ ఇంటికి వచ్చాడు. హెడ్ కానిస్టేబుల్ మళ్లీ ఫోన్ చేయటంతో ఈనెల 2న తన ముగ్గురు స్నేహితులతో కలిసి భవానీపురం సీసీఎస్ స్టేషన్‌కు వెళ్లాడు. డ్యూటీలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ లోపలికి వెళ్లిన అశోక్‌ను బూతులు తిట్టి బూటుకాలితో నడుము కింద భాగాన బలంగా తన్నాడని, దీంతో అశోక్ అక్కడికక్కడే కిందపడ్డాడని, చిన్ననాటి లివర్ సమస్య ఉండటం వలన అప్పుడప్పుడు అనారోగ్యంతో బాధపడుతున్నాడని చెప్పామని, అయినా వినలేదని, దూషించాడని స్నేహితులు ఆరోపిస్తున్నారు. అశోక్‌ను మొదట ఓ ప్రైవేట్ ఆస్పత్రికి, అక్కడి నుంచి ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. ప్రభుత్వ వైద్యులు సూచనతో అతనిని సూర్యారావుపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్ల చికిత్స అందిస్తున్నారు.

పోలీసుల సంక్రాంతి సంబరాలు

విజయవాడ, జనవరి 11(ఆంధ్రజ్యోతి): నిత్యం లాఠీలు పట్టుకునే చేతులు రంగులు పట్టుకున్నాయి. బందోబస్తులు, ఎస్కార్ట్ విధుల్లో ఉండేవారు గాలిపటాలు ఎగరేశారు. ఎన్టీఆర్ పోలీసు కమిషనరేట్ ఆధ్వర్యంలో ఏఆర్ గ్రౌండ్స్‌లో శనివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. అధికారులు, సిబ్బంది అన్న హోదా భేదాలు లేకుండా రంగులతో ముగ్గులు వేశారు. భోగిమంటలు వెలిగించారు. పురుషులు కబడ్డీ ఆడారు. గంగిరెద్దులకు పసుపు, కుంకుమ రాశారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి పోలీసు కమిషనర్ రాజశేఖరబాబు బహుమతులు ప్రదానం చేశారు. డీసీపీలు తిరుమలేశ్వర రెడ్డి, కృష్ణమూర్తినాయుడు, గౌతమీషాలి, ఏడీసీపీలు ఎన్వీఈ ప్రసాద్, ప్రసన్న కుమార్, ఎం.రాజారావు, కె.కోటేశ్వరరావు పాల్గొన్నారు.



భోగిమంటలు వేస్తున్న పోలీసులు

ఏటీఎంలో బ్లాక్ గ్యాంగ్

- డబ్బులు వచ్చే మార్గాన్ని బ్లాక్ టేపుతో మూసేస్తున్న ముఠా
- ఖాతాదారులు వెళ్లిపోయాక డబ్బులు చోరీ
- ఢిల్లీ, ఆగ్రా నుంచి వచ్చిన నేరగాళ్లు
- పెనమలూరు పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు

విజయవాడ, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): ఏటీఎంల నుంచి డబ్బులు తీసుకోవడం రాని వారిని మాయ చేసి డబ్బులు కాజేస్తారు కొందరు. ఏటీఎంలను పగలగొట్టి చోరీలు చేసే ముఠాలూ ఉన్నాయి. ఇప్పుడు ఏటీఎంలలో డబ్బులు కాజేయడానికి కొత్త ముఠా పుట్టుకొచ్చింది. పెనమలూరులో కొత్త విధానంలో డబ్బులు కాజేయడానికి ప్రయత్నించిన ముఠాను పెనమలూరు క్రైం పోలీసులు అరెస్టు చేశారు. ఢిల్లీ, ఆగ్రా ప్రాంతాలకు చెందిన ముగ్గురు యువకులు వివిధ రాష్ట్రాల్లో తిరుగుతూ ఏటీఎంలను టార్గెట్ చేసుకుంటారు. కొన్ని బ్యాంకులు ఏటీఎం కేంద్రాల్లో పాత యంత్రాలను కొనసాగిస్తున్నాయి. మరి కొన్ని బ్యాంకులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఏటీఎంలను ఉపయోగిస్తున్నాయి. కొన్ని బ్యాంకులు మాత్రం పెట్రో అనే కంపెనీకి చెందిన ఏటీఎం యంత్రాలను ఉపయోగిస్తున్నాయి. వాటికి ఖాతాదారులు ఏటీఎం వద్ద నిలబడినప్పుడు కాళ్ల భాగం వద్ద చిన్న తలుపు ఉంటుంది. వెనుక నగదు క్యాసెట్ ఉంటుంది. ఏటీఎంలో కార్డు పెట్టి పిన్ ఎంటర్ చేసిన తర్వాత ఈ క్యాసెట్ ద్వారా డబ్బులు పైకి వస్తాయి. ఈ ఉత్తరాది ముఠా ఏటీఎం కింది భాగాన ఉన్న చిన్న తలుపును నకిలీ తాళంతో తెరుస్తుంది. నగదు క్యాసెట్‌కు నోట్లు పైకి రావడానికి ఉన్న సన్నని మార్గాన్ని నలుపురంగు టేపుతో మూసేస్తుంది. ఖాతాదారులు పిన్ ఎంటర్ చేసినప్పుడు డబ్బులు తీసుకున్నట్టు రశీదు బయటకు వస్తుంది. ఏటీఎం నుంచి డబ్బులు బయటకు రావు. ఏదో సాంకేతికలోపం ఉందని భావించి ఖాతాదారులు వెళ్లిపోయాక పక్కనే నక్కిన ముఠా ఏటీఎంలోకి వెళ్లి నలుపు టేపును తొలగించి డబ్బులు కాజేస్తుంది. తర్వాత ఆ డబ్బులు తమ సొంత ఖాతాల్లో డిపాజిట్ మిషన్ నుంచి జమ చేసుకుంటారు. పెనమలూరు మండలం కానూరులోని అశోక్‌నగర్‌లో ఉన్న ఏటీఎం నుంచి ఈవిధంగా చోరీ చేయడానికి ప్రయత్నిస్తుండగా ముగ్గురు యువకులను పెనమలూరు క్రైం పోలీసులు అరెస్టు చేశారు. వారిని విచారించగా నగదును కాజేయడంలో ఉన్న ఈ కొత్త విధానాన్ని వెల్లడించారు. రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో ఈ తరహాలో ఏటీఎం నుంచి బయటకు వచ్చే ఖాతాదారుల నగదును నొక్కేశారు. ఈ వివరాలను పెనమలూరు పోలీసులు త్వరలో వెల్లడించే అవకాశాలు ఉన్నాయి.



మాట్లాడుతున్న రామ్ సినిమాస్ థియేటర్ యజమాని యలమంచలి రామచంద్రరావు, కేఎస్ దామోదర్‌ప్రసాద్

రామ్‌గోపాల్ థియేటర్.. ఇక రామ్ సినిమాస్

- నగరవాసులకు అందుబాటులోకి తెచ్చిన యాజమాన్యం

గుణదల, జనవరి 11(ఆంధ్రజ్యోతి): రామ్‌గోపాల్ థియేటర్‌ను ఆధునిక హంగులతో ఈతరం కోరికలకు అనుగుణంగా తీర్చిదిద్ది రామ్ సినిమాస్‌గా నామకరణం చేసి శనివారం నుంచి నగరవాసులకు అందుబాటులోకి తెచ్చామని థియేటర్ అధినేత యలమంచలి రామచంద్రరావు తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. 1976 మార్చి 6న రామ్‌గోపాల్ థియేటర్‌ను ప్రారంభించామని, 48 ఏళ్ల నగరవాసులకు వినోదాన్ని అందించిందని తెలిపారు. 2023లో రామ్‌గోపాల్ థియేటర్ ఆధునీకరణ నిమిత్తం మూసేశామన్నారు. ప్రేక్షకుల అభిరుచుల మేరకు రామ్‌గోపాల్ థియేటర్‌ను పూర్తిగా ఆధునీకరణ చేసి రెండు స్క్రీన్లతో రామ్ సినిమాస్‌గా తీర్చిదిద్ది నగరవాసులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రొజెక్షన్ సిస్టమ్ 30 అనుకూలతతో 4కే, 2కే డిజిటల్ లేజర్ ప్రొజెక్టర్లు అందుబాటులోకి తెచ్చామన్నారు. స్క్రీన్ -1 లో 376 సీట్లు, స్క్రీన్ -2లో 218 సీట్లు ఉన్నాయని తెలిపారు. కార్లు, ద్విచక్రవాహనాల పార్కింగ్‌కు అనువుగా స్థలం ఉందన్నారు. రామ్ సినిమాస్ నందు మొదటగా రామ్‌చరణ్, బాలకృష్ణ, వెంకటేష్‌లు నటించిన కొత్త సినిమాలను ప్రదర్శిస్తున్నామన్నారు. టికెట్లు శనివారం నుంచి కౌంటర్‌తోపాటు బుక్‌మై షో యాప్‌లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. రామ్ సినిమాస్ ప్రారంభ కార్యక్రమంలో యలమంచలి రామ్, యలమంచలి రాహుల్, యలమంచలి రోహన్, తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి అధ్యక్షుడు కేఎల్ దామోదర్ పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్‌బర్డ్	112, 120, 131
చికెన్ విత్ స్కిన్	210
చికెన్ స్కిన్‌లెస్	220

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 515

చెస్ పోటీల్లో స్టేడియం క్రీడాకారులకు పతకాలు

గుడివాడ, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నంలో జరిగిన జిల్లా స్థాయి చెస్ పోటీల్లో ఎన్టీఆర్ స్టేడియం క్రీడాకారులు పతకాలు సాధించినట్లు స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు తెలిపారు. స్టేడియం కమిటీ కార్యాలయంలో పతకాలు సాధించిన క్రీడాకారులను ఆయన అభినందించారు. ఎన్టీఆర్ స్టేడియం క్రీడాకారులు సి.హెచ్ జయప్రకాష్ వెండి పతకం సాధించి రూ.5000 నగదు బహుమతి, బి.నందకిషోర్ కాంస్య పతకం, రూ.2500 నగదు బహుమతులను అందుకున్నారు. బి.ప్రవల్లిక, ఎ.మణి శంకర్, ఎ.త్రినాద్, యమ్.బాను, జి.రామ్‌చరణ్, షేక్ సమీర్‌లు వివిధ విభాగాల్లో బంగారు పతకాలు సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులు, చెస్ కోచ్ వి.స్వర్ణలతలను స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, కమిటీ సభ్యులు, సిబ్బంది అభినందించారు.



ధర్నా నిర్వహిస్తున్న టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు

రుణమాఫీ చేయించండి

గుడివాడ, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : టిడ్కో కాలనీ లబ్ధిదారులను రుణవిముక్తులను చేస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ కార్యదర్శి బసవ అరుణ డిమాండ్ చేశారు. మల్లాయిపాలెం శివారు టిడ్కో కాలనీలో టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి టిడ్కో గృహాల రుణమాఫీ చేయించాలని ఎమ్మెల్యే వెనిగండ్లను కోరారు. బ్యాంకర్లు ఈఎంఐలు కట్టాలని లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.

దుప్పట్లు, మిఠాయిలు పంపిణీ

గుడివాడ, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బీజేపీ టూటౌన్ అధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) ఎన్టీఆర్ స్టేడియంలో పని చేసే 25మంది కార్మికులకు దుప్పట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్, గోపిక, చిన్న, గానుగుల రాజా పాల్గొన్నారు.

విశ్రాంత ఏవో పూసల మృతి

పామర్రు, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): విశ్రాంత వ్యవసాయాధికారి పూసల కోటేశ్వరరావు (82) అనారోగ్యంతో అయన స్వగృహంలో శనివారం కన్నుమూశారు. ఆయన స్ఫూర్తితోనే పొలంబడి కార్యక్రమాలు జరుగుతున్నాయని విశ్రాంత ఏడీఏ జి ఆంజనేయులు రెడ్డి తెలిపారు. కోటేశ్వరరావు భౌతికకయాన్ని వ్యవసాయశాఖ విశ్రాంత అదనపు కమిషనర్ దాము ప్రమీల, అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు, రాష్ట్రస్థాయి వ్యవసాయాధికారులు, పలువుర ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

గుడివాడ, జనవరి 11(ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర వడ్డెర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో నెహ్రూచౌక్ సెంటర్‌లో శనివారం తొలి స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం జిల్లా కన్వీనర్ చంద్రగిరి శివనాగమల్లేశ్వరరావు, ఆర్‌సిపి రెడ్డి, తమ్మిశెట్టి లక్ష్మణరావు, రేపాని కొండ, చల్లా చెన్నారావు, బండి శ్రీను, తమ్మిశెట్టి కుమార్, బత్తుల నాగరాజు, తమ్మిశెట్టి కనకారావు, పేట్ల అనిత, చల్లా రాంబాబు పాల్గొన్నారు.











కూచిపూడిలో బరులు ధ్వంసం చేస్తున్న పోలీసులు.. కూరాడలో బరి నిర్వాహకులకు నోటీసులు ఇస్తున్న ఎస్సై.. నందివాడలో..

కోడిపందేల బరులు ధ్వంసం

కూచిపూడి, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పెదపూడి, కూచిపూడి, కోసూరు గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న కోడిపందేల బరులను కూచిపూడి ఎస్సై సుబ్రహ్మణ్యం నేతృత్వంలోని సిబ్బంది, రెవెన్యూ అధికారులు ధ్వంసం చేశారు. బరి తెగింపు శీర్షికన ఆంధ్రజ్యోతిలో శనివారం కథనం ప్రచురితమైన నేపథ్యంలో అధికారులు బరులు ధ్వంసం చేశారు. పోలీసులు మైక్ ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. కోడిపందేలు, ఇతర జూదక్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు చేపడతామని, జూద క్రీడలకు స్థలాలు, పొలాలు ఇచ్చిన వారిపై బైండోవర్ కేసులు పెడతామని హెచ్చరించారు.

గుడ్లవల్లేరు : కోడిపందేల నిర్వాహకులకు శనివారం మండల కోడిపందేల నిర్మూలనా ప్రత్యేక అధికారుల బృందం ఆధ్వర్యంలో నోటీసులు ఇచ్చామని గుడ్లవల్లేరు ఎస్సై వివి సత్యనారాయణ తెలిపారు. వేమవరం,కూరాడ గ్రామాల్లో కోడి పందేల బరుల నిర్వహణకు ఏర్పాటు చేసిన టెంట్లను గుడ్లవల్లేరు పోలీసుల ఆధ్వర్యంలో తొలగించారు. నిర్వాహకులకు నోటీసులు ఇచ్చి పందేలు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించామన్నారు. ఎంపీడీవో విజయసారథి, తహసీల్దార్ లోకరాజు పాల్గొన్నారు.

నందివాడ : కోడిపందాలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ గురుమూర్తి రెడ్డి, ఎస్సై శ్రీనివాస్, ఈవోపీఆర్డీ అమీర్ బాషా అన్నారు. నందివాడలో కోడిపందాల బరులు ఏర్పాటు చేస్తున్న వారికి నోటీసులు ఇచ్చారు. తహసీల్దార్ మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకు గ్రామాల్లో కోడిపందాలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్సై శ్రీనివాస్, ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, ఆర్ఐ గణేష్, కార్యదర్శి సందీప్ పాల్గొన్నారు.

కోడిపందేల బరులు సిద్ధం

తోట్లవల్లూరు : మండలంలో కోడిపందేల బరులు సిద్ధమయ్యాయి. నిర్వాహకులు అట్టహాసంగా ఏర్పాట్లు చేపట్టారు. గరికపర్రు, కుమ్మమూరు, తోట్లవల్లూరు, వల్లూరుపాలెం గ్రామాల్లో నాలుగు బరులు శనివారానికే సిద్ధమయ్యాయి. సంక్రాంతి పండుగ మూడు రోజులు పందేల నిర్వహణకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. గరికపర్రులో అంతా పసుపు మయంగా మార్చి పెద్ద బరిని సిద్ధం చేశారు. మరోవైపు ఎస్సై అర్జునరాజు కోడిపందేల బరులు నిషిద్ధమంటూ టెంట్లు తొలగిస్తున్నారు. కోడిపందేలు వేయవద్దని హెచ్చరిస్తున్నారు.



గరికపర్రులో సిద్ధమైన కోడిపందేల బరి

పామర్రు : కోడిపందేలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో శనివారం జూదాలు నిర్వహిస్తే చర్యలు తప్పవంటూ ప్రజలకు అవగాహన కల్పించారు. పందేల బరులను ధ్వంసం చేయడంతో పాటు నిర్వాహకులకు నోటీసులు అందజేశామన్నారు. ఏఎస్సైలు వెంకటేశ్వరరావు, రాజ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



స్కూల్‌లో విద్యనభ్యసించిన సంవత్సరం తెలుపుతూ స్కూల్ ఆవరణలో ప్లకార్డులతో పూర్వ విద్యార్థుల ర్యాలీ

ఉత్సాహంగా..ఉల్లాసంగా..

శతాబ్ది ఉత్సవాలకు పూర్వ విద్యార్థుల రాక

పమిడిముక్కల, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : తాడంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఏడు పదుల వయస్సులోనూ పాఠశాల శతాబ్ది ఉత్సవాలకు విచ్చేసి శనివారం ఉల్లాసం, ఉత్తేజంగా సమ్మేళనం నిర్వహించారు. తాడంకి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవం ఆదివారం పెద్దయెత్తున నిర్వహిస్తున్న సందర్భంగా దేశ విదేశాల్లో ఎక్కడెక్కడో నివసిస్తున్న పూర్వ విద్యార్థులు శతాబ్ది ఉత్సవానికి హాజరయ్యేందుకు శనివారం స్కూల్‌కు చేరుకున్నారు. తాము విద్యనభ్యసించిన సంవత్సరం ప్లకార్డులతో స్కూల్ గేటు వద్ద నుంచి డయాస్ వరకు ప్రదర్శనగా చేరుకుని వృద్ధాప్యాన్ని లెక్కచేయక డ్యాన్స్‌లు వేసి కేరింతలు కొడుతూ ఆనందంగా గడిపారు. వందసంవత్సరాల నమూనాపై నిలిచి శతాబ్ది ఉత్సవాలకు స్వాగతం పలికారు.

మినీ గోకులం పాడి రైతులకు ఎంతో ప్రయోజనం

ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ రూరల్/నందివాడ, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : మినీ గోకులం పథకంతో పాడి రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ మండలం లింగవరం, నందివాడ మండలం చినలింగాల గ్రామాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్మాణం పూర్తి చేసుకున్న మినీ గోకులం షెడ్డులను ఆయన శనివారం ప్రారంభించారు. స్థానిక రైతులతో కలిసి గోకులం షెడ్డులో ఎమ్మెల్యే రాము పూజలు చేశారు. గుడివాడ మండలంలో 51, నందివాడ మండలంలో 15 మొత్తం రూ.1.50 కోట్లతో 66 గోకులం షెడ్డులను మంజూరు చేయటం జరిగిందన్నారు. గుడివాడ బీజేపీ ఇన్‌చార్జ్ దావులూరు సురేంద్రబాబు, మండల టీడీపీ అధ్యక్షుడు వాసే మురళీ, టీడీపీ నాయకులు చిరంజీవి రెడ్డి, మందపాటి గోపాలస్వామి, గాదిరెడ్డి చిన్నబాబు, గాదిరెడ్డి మనోహర్, తోట మురళీ, మల్లిరెడ్డి స్వామిబాబు, నర్సారెడ్డి, కాటూరి ఏసుపాదం, చొప్పర రవికుమార్, సిహెచ్.రామ్మోహన్, ఎంపీడీవో విష్ణు ప్రసాద్, ఏపీవో దేవానంద్ రాజ్, నందివాడ మండల టీడీపీ అధ్యక్షుడు దా నేటి సన్యాసిరావు, టీడీపీ నాయకులు చాట్రగడ్డ రవి, రాధాకృష్ణ, సాల్మన్ రాజు, కమలయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు చిన్న రాంబాబు, కొలకలేటి సతీష్, నీటి సంఘం అధ్యక్షులు ఆత్కూరు వెంకట రమణ, పలకలేటి భవాని ప్రసాద్, మురళీ, ఉమా, ప్రదీప్, ఈవోపిఆర్‌డి బాష, టిపి నాగేశ్వరరావు ఈసీ సుధాకర్ రెడ్డి, శోభన్ బాబు, ఎన్ఆర్‌ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ, సచివాలయ ఉద్యోగులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



మినీ గోకులాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



విజేతలతో గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ రాజశేఖర్

కబడ్డీ పోటీల్లో తాడంకి విద్యార్థుల ప్రతిభ

పమిడిముక్కల, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : సంక్రాంతి పండుగ పురస్కరించుకుని వీర్నాల ఫౌండేషన్ మచిలీపట్నంలో నిర్వహించిన జూనియర్ కబడ్డీ విభాగంలో తాడంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి రూ. 25 వేల నగదు బహుమతి గెలుపొందారు. మచిలీపట్నంలో జరిగిన క్రీడా పోటీల్లో జూ నియర్ బాలకల విభాగం స్కూల్ విద్యార్థినులు విశేష ప్రతిభకనపరిచి ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు.

కూచిపూడి: ఉమ్మడి కృష్ణాజిల్లా బాలుర జూనియర్ కబడ్డీ పోటీల్లో మొవ్వ జడ్పీ పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానం సాధించినట్లు పాఠశాల హెచ్ఎం ఎస్.శ్రీదేవి తెలిపారు. హిందూ కళాశాలలో జరిగిన పోటీల్ల ప్రతిభ చాటారన్నారు. పీడీ మండలి మనోహరి, అప్పికట్ల రామారావుకు హెచ్ఎం అభినందనలు తెలిపారు.

గుడ్లవల్లేరు : గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన కబడ్డీ పోటీల్లో గుడ్లవల్లేరు ఎ.ఎ.ఎన్.ఎం అండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్ పాలిటెక్నిక్ విద్యార్థులు విజేతగా నిలిచినట్లు ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్ తెలిపారు. బహుమతులు సాధించిన విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ వి.శ్రీనివాసరావు, సహ ఫిజికల్ డైరెక్టర్ భవదీప్‌లను కళాశాల యాజమాన్య ఛైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు, కార్యదర్శి సత్యనారాయణరావు, రామకృష్ణ అభినందించారు.

పవర్ లిఫ్టింగ్‌లో స్టేడియం క్రీడాకారులకు పతకాలు

గుడివాడ, జనవరి 11(ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి కృష్ణా జిల్లాల పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఎన్టీఆర్ స్టేడియం క్రీడాకారులు పతకాలు సాధించినట్లు స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు తెలిపారు. స్టేడియం కమిటీ కార్యాలయంలో పతకాలు సాధించిన క్రీడాకారులను ఆయన అభినందించారు. స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



క్రీడాకారులను అభినందిస్తున్న యలవర్తి

మాజీ ఎంపీ బాడిగ సేవలు మరువలేనివి

గుడ్లవల్లేరు, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : రాజకీయాలకు దూరంగా ఉంటూ కూడా తన తల్లిదండ్రుల పేరిట ట్రస్ట్ నిర్వహిస్తూ పేద విద్యార్థులకు ఆర్థికసాయం చేస్తూ ప్రజాసేవ చేస్తున్న గొప్ప వ్యక్తి మాజీ ఎంపీ బాడిగ రామకృష్ణ అని మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు అన్నారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ చదువుతున్న మచిలీపట్నానికి చెందిన పెదప్రోలు మేఘనకు బాడిగ రామకృష్ణ ఇచ్చిన రూ.20 వేల చెక్కును పిన్నమనేని వెంకటేశ్వరరావు అందజేశారు. గుడివాడ అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జి), కొండాలమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ మాజీ ఛైర్మన్ భాస్కర్ (నాని) పాల్గొన్నారు.



విద్యార్థినికి చెక్కు అందజేస్తున్న పిన్నమనేని వెంకటేశ్వరరావు, బాబ్జీ, నాని

అగ్నిప్రమాద బాధితులకు కిట్‌లు పంపిణీ

గుడ్లవల్లేరు, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : కౌతవరంలోని అగ్నిబాధిత చాగంటిపాటి ఝాన్సీ రాణికి జిల్లా రెడ్‌క్రాస్ నిత్యావసర కిట్‌లను అందజేసింది. రెడ్‌క్రాస్ జిల్లా శాఖ సెక్రటరీ భవిరి శంకర్‌నాథ్, జిల్లా కన్వీనర్ హరికృష్ణ అగ్ని బాధిత కుటుంబానికి తాత్కాలిక నివాసం కోసం టార్పాలిన్, వంట పాత్రలు, నిత్యావసర సరుకులు అందజేశారు. వీఆర్వో వెంకన్న పాల్గొన్నారు.



ఫార్మశీ విద్యార్థినుల ప్రతిభ

గుడ్లవల్లేరు, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : ఎనికేపాడు విజయ ఫార్మాస్యూటికల్ కళాశాల నిర్వహించిన విజయ-విబ్రంజ -2025 సాంస్కృతిక, ఆటల పోటీల్లో గుడ్లవల్లేరు వి.వి. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల విద్యార్థినులు జయకేతనం ఎగురవేసారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు తెలిపారు. చెస్, కబడ్డీ, ఖోఖో, షటిల్ డబుల్స్‌లో ద్వితీయ స్థానం సాధించారన్నారు. సాంస్కృతిక పోటీల్లో ద్వితీయ స్థానాలు కైవసం చేసుకొన్నారని ఆయన తెలిపారు.



పతకాలతో విద్యార్థినులు

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 09737, 99854 11610

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234

ఆంధ్రజ్యోతి
డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

FLAT FOR SALE

▸ తాడేపల్లిలో కొత్తగా కన్‌స్ట్రక్షన్ చేయబడ్డ 4 BHK ఫ్లాట్ (4300 Sft) 2nd ఫ్లోర్‌లో, పడమర ఫేస్, 2 కార్ల పార్కింగ్ సౌకర్యంతో అమ్మకమునకు కలదు. ✆ 92464 95388
AJB- 438

▸ విజయవాడ సిటీ సెంటర్‌లో నిర్మల హైస్కూల్ (Nirmala High School) కి 100 అడుగులు దూరం, బెంజ్ సర్కిల్ (Benz Circle) కి 3 నిమిషాల వాకింగ్‌లో 2వ అంతస్తు అపార్ట్మెంట్ అమ్మకానికి కలదు. Very Reasonable Price ✆ 93476 22999
AJB- 225611

▸ సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, నందమూరి నగర్, మారుతి కార్ల షోరూం వెనుక, షిర్డిసాయి హైట్స్‌లో ఫుల్లీ ఫర్నీషింగ్ 3BHK ఫ్లాట్స్ Total Plinth 1431 sft, 4th Floor, 2 Flats E/F, W/F, Ready to Occupy, 53 లక్షలు, బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకం. సెల్: 98492 42413
AJB-225672

WANTED

▸ LIC ఏజెంట్స్, బ్రోకర్స్, రియల్ ఎస్టేట్స్, ఉద్యోగులు ఎవరైనా మాకు రోజూ 1 గంట పని చేసే పార్ట్ టైమ్ ఏజెంట్స్ కావలెను. నెలకు మంచి ఆదాయం. సంప్ర. సెల్ : 9848356777, 9347090425
AJB-225607

PLOT FOR SALE

▸ విజయవాడ - హైదరాబాద్, నేషనల్‌హైవే నందు, హైవేకు కేవలం 1 కి.మీ., దూరంలో కంచికచర్ల మం. పేరుకలపాడు గ్రామం వద్ద, తూర్పు ముఖం గల 300 చ.గజాల ఇంటి స్థలం, 100శాతం పూర్తి వాస్తుతో గజం కేవలం రూ. 7,500/- మాత్రమే వివరాలకు సంప్ర: కృష్ణమూర్తి: 91779 63096. బాబూరావు: 94927 27611
AJB- 225608

▸ బెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ! మీ పెట్టుబడికి ఇదే సరైన సమయం ! రాజధాని అమరావతి కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తాడికొండ క్రాస్ రోడ్స్ దగ్గర పొన్నెకల్లు నందు 40 ఎకరాల APCRDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ నందు ప్రీమియర్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు. సంప్ర॥ 95736 25599.
AJG-357

బిల్డింగ్ అద్దెకు కావలెను

▸ 30,000 చ.అ. గల భవనం విజయవాడ పరిసర ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల మైనారిటీ బాలికల హాస్టల్ కొరకు అద్దెకు కావలెను. సంప్ర. సెల్ : 87126 25036
AJB - 225759

TO-LET COMMERCIAL

▸ హాస్టల్: 1st & 2nd ఫ్లోర్స్ 12 బెడ్‌రూమ్స్ విత్ ఎటాచ్డ్ బాత్‌రూమ్స్ చుట్టుగుంట VJA BSNL ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర అద్దెకు కలదు. ✆ 94905 11849
AJB -225663

ఫర్నిచర్స్ అమ్మకం

▸ సిటీ ఫర్నిచర్స్, 6 1/2 బీరువా రూ. 7,000/-కే 6 x 4 మంచం + పరుపుతో రూ. 6,800/- కే, డైనింగ్ టేబుల్ + 4 కుర్చీలు రూ. 7,500/-కే, 4 x 2 ఆఫీస్ టేబుల్ రూ. 3,500/- కే, ఐరన్ రాక్ 6 x 3 రూ. 1600/- కే డ్రెస్సింగ్ టేబుల్ స్టూల్ తో రూ. 3,000/-కే. న్యూ హోటల్ ఐలాపురం సార్ట్ ఎదురు, తాజ్ మ్యూజికల్స్ ప్రక్కన, రామారావువీధి, గాంధీనగర్, VJA-3. ✆ 99661 09136
AJB - 225670

బిల్డింగ్ అమ్మకము

▸ Commercial Building for sale : విజయవాడ సిటీ, పటమట ఏరియాలో, మీ సేవ ఎదురు పడమర ఫేసింగ్ చ.గ. 165లు గల కమర్షియల్ కాంప్లెక్స్, 2 ఫ్లోర్స్ అమ్మబడును. సంప్ర॥ 98669 06657
AJG-1229

ఇల్లు అమ్మకము

▸ విజయవాడ, రాయనపాడు కల్పతరువు ఉడా వెంచర్ నందు గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ 200 గ॥ల ఈస్ట్ ఫేసింగ్ ఇల్లు అమ్మకానికి కలదు. సంప్ర॥ 94410 77354.
AJG-204078

అమ్మకము

▸ శ్రీచైతన్య, నారాయణ, భాష్యం స్కూల్స్‌కి సమీపంలో, మహాదేవపురం కాలనీ ప్రక్కన, విజయవాడ కానూరు మాణిక్య నగర్, 2వ లైన్‌లోని పంచవటి గృహసముదాయంలో SF-2, డోర్ నంబరు 14-701 అమ్మకానికి కలదు. సంప్రదించాల్సిన ఫోను నంబరు : 94926 14540.
AJG-204039

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ॥ 220/-
కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464 తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు
ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.



పూర్తి వివరాలకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద్
గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 01166
మచిలీపట్నం, పెడన : 99854 11610,
చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737,
ఉయ్యూరు, పామర్రు : 99854 09737

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	112, 120, 131
చికెన్ విత్ స్కిన్	210
చికెన్ స్కిన్‌లెస్	220

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.515

నరసింహస్వామి సన్నిధిలో న్యాయాధికారి రామకృష్ణయ్య



మచిలీపట్నం టౌన్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : స్థానిక జలాల్‌పేట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వి. రామకృష్ణయ్య శనివారం సందర్శించారు. స్వామి వారిని దర్శించుకుని విశేష పూజలు జరిపారు. రామకృష్ణయ్యకు అర్చకులు గోపీకృష్ణ, మాజీ కౌన్సిలర్ బొడ్డు శ్రీనివాస్ స్వాగతం పలికారు.



ప్రభుత్వాసుపత్రిలో అల్ట్రాసౌండ్, సీఆర్ఎం యూనిట్లను ప్రారంభిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల

మెరుగైన వైద్యసేవలందించడమే లక్ష్యం

మచిలీపట్నం టౌన్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడమే లక్ష్యమని, ఇందులో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రులలో అధునాతన వైద్య పరికరాలను సమకూరుస్తూ నాణ్యమైన వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శనివారం రూ. 2 కోట్ల విలువైన అధునాతన అల్ట్రాసౌండ్, సీఆర్ఎం, ఆంథ్రోస్కోపిక్ యూనిట్లను ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలసి ప్రారంభించారు. కొల్లు ఫౌండేషన్ ద్వారా స్ట్రెక్చర్‌లను ఆసుపత్రికి అందించారు. వైద్యకళాశాలను ఏర్పాటు చేయడం వల్ల రోగులకు యూరాలజీ, న్యూరాలజీ, యూరో సర్జరీ వంటి వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. త్వరలో కీళ్లమార్పిడి, కార్డియాలజీ సేవలను అందుబాటులోకి తెస్తామన్నారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆశాలత, డిప్యూటీ సూపరింటెండెంట్లు శ్రీనివాస్, భానుమూర్తి, ఆర్ఎంవో నిరంజన్, విసీల్, బి. శ్రీనివాస్, హరీష్, మాధురి, కళ్యాణ్, కరెడ్ల సుశీల, గోపు సత్యనారాయణ పాల్గొన్నారు.



అరిసేపల్లిలో మినీ గోకులం షెడ్డును ప్రారంభిస్తున్న మంత్రి రవీంద్ర

పశు సంపద వృద్ధికి చర్యలు

మచిలీపట్నం టౌన్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో పశు సంపదను అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అరిసేపల్లి గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్మించిన మినీ గోకులం షెడ్డును మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు ప్రారంభించారు. ఆరు పశువులు కలిగిన పశువుల యజమానులకు మినీ గోకులం షెడ్డు నిర్మాణానికి రూ. 2.03 లక్షలు, నాలుగు పశువులకు రూ. 1లక్షా 85 వేలు, రెండు పశువులకు రూ. 1 లక్షా 15 వేలు మంజూరు చేశామన్నారు. 50 గొర్రెలు కలిగిన లబ్ధిదారులకు రూ. 2.30 లక్షలు నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ, డ్వామా పిడి కె.వి.శివప్రసాద్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, టీడీపీ నాయకులు కుంచే నాని, తలారి సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీలను తిలకిస్తున్న మంత్రి రవీంద్ర సతీమణి నీలిమ, పక్కన ముగ్గుల పోటీల విజేతలు



కబడ్డీ విజేతలకు బహుమతులందజేస్తున్న కొనకళ్ల, బాలాజీ



విజయక్రాంతి కళాశాలలో పొట్టేళ్ల ప్రదర్శన

సంస్కృతిని చాటిన సంక్రాంతి సంబరాలు



వాసవిలో సంక్రాంతి సంబరాల్లో విద్యార్థుల సాంస్కృతి ప్రదర్శన



చల్లపల్లి వివేకానంద డిగ్రీ కళాశాలలో సంప్రదాయ వస్త్రధారణతో పాల్గొన్న విద్యార్థులు

మచిలీపట్నం టౌన్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : ముగ్గులు సంస్కృతిని ప్రతిబింబిస్తాయని మంత్రి రవీంద్ర సతీమణి, కొల్లు ఫౌండేషన్ చైర్మన్ కొల్లు నీలిమ అన్నారు. టీడీపీ కార్యాలయం వద్ద కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ముగ్గుల పోటీని ఆమె తిలకించి, విజేతలకు బహుమతులందజేశారు. ప్రథమ బహుమతి గుమ్మ డి అరుణ, ద్వితీయ బహుమతి వంకా మాధవీలత, తృతీయ బహుమతి స్వప్నసుందరి గెలుపొందారు. విజేతలకు వీవో అధినేత దినేష్ మిక్సీలను అందజేశారు. 24 మందికి కన్సొలేషన్ బహుమతులు అందించారు. మ్యూజికల్ చైర్స్, క్విజ్ పోటీల్లో విజేతలకు కొల్లు నీలిమ బహుమతులు అందజేశారు. న్యాయనిర్ణేతలుగా న్యాయవాది అజ్మతున్నీసా, కార్పొరేటర్ పినిశెట్టి ఛాయాదేవి వ్యవహరించారు. టీడీపీ కార్పొరేటర్ మరకాని సమతాకీర్తి, దేవరపల్లి అనిత, లంకిశెట్టి నీరజ, కరెడ్ల సుశీల, పద్మజ, టీడీపీ నాయకులు కాంతారావు, సలీం పాల్గొన్నారు.

చల్లపల్లిలో..

చల్లపల్లి, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : చల్లపల్లి శ్రీవివేకానంద డిగ్రీ కళాశాల, విజయ జూనియర్ కళాశాలల్లో సంక్రాంతి సంబరాలు అలరిం చాయి. సంప్రదాయ వస్త్రధారణతో విద్యార్థులు అలరించారు. చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, సీఐ కె.ఈశ్వరరావు, మాజీ ప్రిన్సిపాల్ టి.సాంబశివరావు, కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్ ద ంపతులు, ప్రిన్సిపాల్ పెమ్మసాని రమేష్‌బాబు దంపతులు, ప్రిన్సిపాల్ రహీం, అధ్యాపకులు పా ల్గొన్నారు. ఆటలపోటీలు, ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. దేసు వెంకట జయలక్ష్మి, దేసు మాధురి, కూరపాటి సీతలు ముగ్గుల పోటీలో న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. పారిశ్రామికవేత్త గుత్తికొండ కోటేశ్వరరావు..విజయలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. క్రాంతి జూనియర్, డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు కరస్పాండెంట్ దుట్టా శివరామప్రసాద్ ఆధ్వర్యంలో జరిగాయి. చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు ముఖ్య అతిథిగా పా ల్గొని సంక్రాంతి విశిష్టతను తెలియచేశారు. గోదాదేవి కల్యాణాన్ని డిగ్రీ విద్యార్థినిలు ప్రదర్శించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

నందమూరు వాసవి ఇంజనీరింగ్‌లో..

పెడన రూరల్ : నందమూరు వాసవీ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ యువ దినోత్సవం నిర్వహించారు. విజయవాడ(సీతానగరం) రామకృష్ణపీఠం స్వామీజీ జ్ఞాన ఆకర్షానంద స్వామీజీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వాసవీ ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంత్రి సంబరాలు ఘనం గా నిర్వహించారు. భోగి మంటలు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసు కీర్తనలు, గాలిపటాలు, ముగ్గుల పోటీ లు నిర్వహించి బహుమతులు అందజేశారు. చైర్మన్ జీఎం ప్రసాద్, పాలకవర్గం పర్యవేక్షించింది.

వీర్నాల ఫౌండేషన్ కబడ్డీ పోటీల విజేతలు వీరే

మచిలీపట్నం టౌన్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : వీర్నాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిందూ కళాశాల క్రీడా ప్రాంగణంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న కబడ్డీలో పోటీల్లో విజేతలకు ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, బండి రామకృష్ణ, ఏఎస్పీ సత్యనారాయణ, వీర్నాల ఫౌండేషన్ అధినేత వీర్నాల బాలాజీ బహుమతులు అందజేశారు. సీనియర్స్ బాలుర పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన అవనిగడ్డ జట్టుకు రూ.50 వేలు, ద్వితీయ స్థానం సాధించిన విజయవాడ సాయిసెంటర్-1 రూ. 30 వేలు, తృతీయ స్థానం సాధించిన సాయిసెంటర్-2కు రూ. 20వేలు నాల్గవ స్థానం సాధించిన వడ్లమన్నాడు జట్టుకు రూ. 10వేలు అందజేశారు. కబడ్డీ బాలికల జూనియర్స్ పోటీల్లో తాడంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించి రూ. 25 వేల బహుమతిని గెలుచుకున్నారు. ద్వితీయ స్థానంలో తలగడదీవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జట్టు రూ. 15 వేలు గెలుచుకోగా, తృతీయ స్థానం సాధించి అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల జట్టు రూ. 10వేల నగదు బహుమతిని గెలుచుకున్నారు. నాల్గవ స్థానంలో మల్లవోలు జిల్లా పరిషత్ జట్టుకు రూ. 5వేలు నగదు బహుమతిని అందించారు. జూనియర్ బాలుర పోటీల్లో అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల జట్టు ప్రథమ బహుమతి రూ.25, ద్వితీయ బహుమతి స్వతంత్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జట్టు రూ. 15 వేలు, తృతీయ బహుమతి మొవ్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జట్టు రూ. 10 వేలు, నాల్గవ బహుమతిగా మల్లవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జట్టు రూ. 5వేలు అందుకున్నాయి. సీనియర్ మహిళల పోటీల్లో అవనిగడ్డ జట్టు ప్రథమ బహుమతిగా రూ.50వేలు మల్లవోలు జట్టు ద్వితీయ బహుమతి రూ. 30వేలు, విజయవాడ పీబీ సిద్ధార్థ జట్టు తృతీయ స్థానంలో నిలిచి రూ. 20 వేలు, అవనిగడ్డ ప్రగతి జట్టు నాల్గవ స్థానంలో నిలిచి రూ. 10 వేలు గెలుచుకున్నాయి.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

FLAT FOR SALE

» తాడేపల్లిలో కొత్తగా కన్‌స్ట్రక్షన్ చేయబడ్డ 4 BHK ఫ్లాట్ (4300 Sft) 2nd ఫ్లోర్‌లో, పడమర ఫేస్, 2 కార్ల పార్కింగ్ సౌకర్యంతో అమ్మకమునకు కలదు. ✆ 92464 95388
AJB- 438

» విజయవాడ సిటీ సెంటర్‌లో నిర్మల హైస్కూల్ (Nirmala High School) కి 100 అడుగులు దూరం, బెంజ్ సర్కిల్ (Benz Circle) కి 3 నిమిషాల వాకింగ్‌లో 2వ అంతస్తు అపార్ట్మెంట్ అమ్మకానికి కలదు. Very Reasonable Price ✆ 93476 22999
AJB- 225611

» సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, నందమూరి నగర్, మారుతి కార్ల షోరూం వెనుక, షిర్డిసాయి హైట్స్‌లో ఫుల్లీ ఫర్నీషింగ్ 3BHK ఫ్లాట్స్ Total Plinth 1431 sft, 4th Floor, 2 Flats E/F, W/F, Ready to Occupy, 53 లక్షలు, బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకం. సెల్: 98492 42413
AJB-225672

WANTED

» LIC ఏజెంట్స్, బ్రోకర్స్, రియల్ ఎస్టేట్స్, ఉద్యోగులు ఎవరైనా మాకు రోజు 1 గంట పని చేసే పార్ట్ టైమ్ ఏజెంట్స్ కావలెను. నెలకు మంచి ఆదాయం. సంప్ర. సెల్ : 9848356777, 9347090425
AJB-225607

PLOT FOR SALE

» విజయవాడ - హైదరాబాద్, నేషనల్‌హైవే నందు, హైవేకు కేవలం 1 కి.మీ., దూరంలో కంచికచర్ల మం. పేరకలపాడు గ్రామం వద్ద, తూర్పు ముఖం గల 300 చ.గజాల ఇంటి స్థలం, 100శాతం పూర్తి వాస్తుతో గజం కేవలం రూ. 7,500/- మాత్రమే. వివరాలకు సంప్ర: కృష్ణమూర్తి: 91779 63096. బాబురావు: 94927 27611
AJB- 225608

» బెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ! మీ పెట్టుబడికి ఇదే సరైన సమయం ! రాజధాని అమరావతి కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తాడికొండ క్రాస్ రోడ్స్ దగ్గర పొన్నెకల్లు నందు 40 ఎకరాల APCRDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ నందు ప్రీమియర్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు. సంప్రః 95736 25599.
AJG-357

బిల్డింగ్ అద్దెకు కావలెను

» 30,000 చ.అ. గల భవనం విజయవాడ పరిసర ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల మైనారిటీ బాలికల హాస్టల్ కొరకు అద్దెకు కావలెను. సంప్ర. సెల్ : 87126 25036
AJB - 225759

TO-LET COMMERCIAL

» హాస్టల్: 1st & 2nd ఫ్లోర్స్ 12 బెడ్‌రూమ్స్ విత్ ఎటాచ్డ్ బాత్‌రూమ్స్ చుట్టుగుంట VJA BSNL ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర అద్దెకు కలదు. ✆ 94905 11849
AJB -225663

ఫర్నిచర్స్ అమ్మకం

» సిటీ ఫర్నిచర్స్, 6 1/2 బీరువా రూ. 7,000/-కే 6 x 4 మంచం + పరుపుతో రూ. 6,800/- కే, డైనింగ్ టేబుల్ + 4 కుర్చీలు రూ. 7,500/-కే, 4 x 2 ఆఫీస్ టేబుల్ రూ. 3,500/- కే, ఐరన్ రాక్ 6 x 3 రూ. 1600/- కే డ్రెస్సింగ్ టేబుల్ స్టూల్ తో రూ. 3,000/-కే. న్యూ హోటల్ ఐలాపురం స్ట్రీట్ ఎదురు, తాజ్ మ్యూజికల్స్ ప్రక్కన, రామారావువీధి, గాంధీనగర్, VJA-3. ✆ 99661 09136
AJB - 225670

బిల్డింగ్ అమ్మకము

» Commercial Building for sale : విజయవాడ సిటీ, పటమట ఏరియాలో, మీ సేవ ఎదురు పడమర ఫేసింగ్ చ.గ. 165లు గల కమర్షియల్ కాంప్లెక్స్, 2 ఫ్లోర్స్ అమ్మబడును. సంప్రః 98669 06657
AJG-1229

ఇల్లు అమ్మకము

» విజయవాడ, రాయనపాడు కల్పతరువు ఉడా వెంచర్ నందు గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ 200 గ॥ల ఈస్ట్ ఫేసింగ్ ఇల్లు అమ్మకానికి కలదు. సంప్రః 94410 77354.
AJG-204078

అమ్మకము

» శ్రీచైతన్య, నారాయణ, భాష్యం స్కూల్స్‌కి సమీపంలో, మహాదేవపురం కాలనీ ప్రక్కన, విజయవాడ కానూరు మాణిక్య నగర్, 2వ లైన్‌లోని పంచవటి గృహసముదాయంలో SF-2, డోర్ నంబరు 14-701 అమ్మకానికి కలదు. సంప్రదించాల్సిన ఫోను నంబరు : 94926 14540.
AJG-204039

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, దీర్ఘ వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOBILES | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ. 220/- కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464, తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737





మునిసిపల్ కార్మికులకు వస్త్రాల పంపిణీ

మచిలీపట్నం టౌన్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : సంక్రాంతి సందర్భంగా 200 మంది మునిసిపల్ కార్మికులకు టీడీపీ కార్పొరేటర్లు మరకాని సమతాకీర్తి, చిత్తజల్లు నాగరాము వస్త్రాలు పంపిణీ చేశారు. మునిసిపల్ కార్మికుడు శివశంకర్ మృతి చెందడంతో కుమారుడు నిమ్మకాయల లక్ష్మీరఘురామ్‌కు వాచ్‌మెన్‌గా కారుణ్య నియామకాన్ని మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ అందజేశారు. కార్పొరేటర్లు దేవరపల్లి అనిత, పినిశెట్టి నాగఛాయాదేవి, దింటకుర్తి సుధాకర్, మునిసిపల్ కమిషనర్ బాపిరాజు పాల్గొన్నారు. పెడన : మున్సిపల్ కార్మికులకు మునిసిపల్ చైర్‌పర్సన్ కటకం నాగకుమారి శనివారం దుస్తులు అందజేశారు. కమిషనర్ ఎం. గోపాలరావు, సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్, వైస్‌చైర్మన్ ఎండీఖాజా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ హరికిషోర్ పాల్గొన్నారు.



మినీ గోకులాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ విజయరాధిక

మినీ గోకులాలు ప్రారంభం

చల్లపల్లి, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : చింతలమడ, నూకలవారిపాలెం గ్రామాల్లో శనివారం మినీ గోకులాలను ఎంపీపీ కోట విజయ రాధిక ప్రారంభించారు. ఎంపీటీసీ సభ్యుడు మాలెంపాటి శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ దాసరి సురేష్, జనసేన నేతలు కొండలపాటి వీరబాబు, సూదాని నందగోపాల్, నీటిసంఘం అధ్యక్షుడు నూకల నరేష్, ఈవో పి.వి.మహేంద్రరావు, ఏపీవో రాజ్‌కుమార్, టీప సుజాత, ఎపీఎ విజయలక్ష్మి పాల్గొన్నారు.



గాంధీ క్షేత్రంలో క్రీడా పోటీలు

అవనిగడ్డ, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అవనిగడ్డ గాంధీక్షేత్రంలో గ్రామీణ యువజన వికాస సమితి ఆధ్వర్యంలోక్రీడా పోటీలను నిర్వహించారు. పోటీలను ఎమ్మెల్యే తనయుడు మండలి వెంకట్రామ్, అల్లుడు శీలం అశ్విన్ ప్రారంభించారు. కబడ్డీ, సంప్రదాయ నృత్య పోటీలు, పాటల పోటీ లను నిర్వహించారు. మత్తి వెంకటేశ్వరరావు, అన్నపరెడ్డి వెంకట స్వామి, కొల్లూరి వెంకటేశ్వ రరావు, రఘునాథ ప్రసాద్, యాసం చిట్టిబాబు, మత్తి శ్రీనివాసరావు, గరికపాటి మారుతి, ప్రసాద్, బడే వెంకటేశ్వరరావు, పి.సాంబశివరావు, సిహెచ్. సుబ్బారావు, భాను తదితరులు పాల్గొన్నారు.

కూలిన ధ్వజస్తంభం.. తప్పిన పెను ప్రమాదం



ఘంటసాల, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లిలోని సువర్చలా సమేత ప్రసన్నాంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలోని ధ్వజస్తంభం శనివారం విరిగి పడింది. 2021వ సంవత్సరంలో దేవాలయం పునర్నిర్మాణం సందర్భంగా ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేశారు. నాలుగేళ్లకే ధ్వజ స్తంభం విరిగిపోయింది. రహదారికి పక్కనే దేవాలయం, దాని పక్కనే విద్యుత్ లైను ఉండగా విరిగిన ధ్వజస్తంభం కరెంట్ తీగలపై పడటంతో కరెంట్ స్తంభం కింది భాగం విరిగింది. నిత్యం రహదారి వెంబడి గ్రామానికి చెందిన వారు రాకపోకలు సాగిస్తుంటారు. విరిగిన సమయంలో ప్రజలు ఎవరు అటు వైపు లేకపోవటంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. ధ్వజస్తంభం విరిగిపోవటంతో గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు.

సంప్రదాయ క్రీడలను ఆడుకోవాలి

నాగాయలంక, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సందర్భంగా సంప్రదాయ క్రీడలను యువత ఆడుకోవాలని కోడిపందాలకు, పేకాటలకు దూరంగా ఉండాలని స్థానిక ఎస్సై కె.రాజేష్ సూచించారు. నాగాయలంక జడ్పీ పాఠశాలలో సంక్రాంతి సందర్భంగా ఆటల పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ పోటీలను జడ్పీ పాఠశాల పీఈటీ, ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.



శ్రీకృష్ణుడు, గోదాదేవికి కూడారై ప్రసాద నివేదన

చల్లపల్లి, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : ధనుర్మాసం 27వ పాశుర విశేషం సందర్భంగా శనివారం గీతామందిరంలో శ్రీకృష్ణ భగవానునికి 108 గంగాళములతో కూడిన కూడారై ప్రసాద నివేదన జరిగింది. నగర సంకీర్తన, విష్ణుసహస్రనామ పారాయణ, తిరుప్పావై ప్రవచనం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి వరదా హరిగోపాల్, కోశాధికారి తమ్మన సతీష్‌కుమార్, సురేష్, శ్రీను, కిరణ్, మారుతి, నరేంద్ర, ఆంజనేయులు, మాణిక్యాలరావు, మోహన్ తదితరులు పర్యవేక్షించారు.

అవనిగడ్డ, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): గీతా మందిరంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం కూడారై ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. గోదా అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి 108 ఇత్తడి గంగాళాల్లో క్షీరాన్నం సమర్పించారు. అర్చక స్వాములు దివి నరసింహమూర్తి, సారంగపాణి అయ్యంగార్ల నేతృత్వంలో భక్తులు పాల్గొని అమ్మవారికి విశేష పూజలు జరిపారు.



సమరయోధుడు ఓబన్నకు నివాళి

కోడూరు, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య ఉద్యమంలో వీరోచితంగా పోరాడిన వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘ అధ్యక్షుడు తిరుపతి శ్రీనివాసరావు కోడూరులో నిర్వహించారు. వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షులు లంకే యుగంధర్‌రావు, వడ్డెర సంఘ నేతలు వేముల వెంకటేశ్వరరావు, తిరుపతి వీరాంజనేయులు, బంగారు రవీంద్ర, తిరుపతి నాంచారయ్య, బీసీ సంఘ నేతలు బెల్లంకొండ కోటేశ్వరరావు, ఓలేటి ఆంజనేయులు, అవనిగడ్డ శ్రీనివాసరావుతోపాటు పెద్ద సంఖ్యలో వడ్డెర సంఘ నేతలు, మహిళలు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో..

మచిలీపట్నం టౌన్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి ముదిగొండ ఫణిధూర్జటి,కలెక్టరేట్ ఏవో సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, వడ్డెర సంఘ నాయకుల నివాళులర్పించారు.

సుందరాకాండ మహాయజ్ఞం

మచిలీపట్నం టౌన్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : మాచవరం ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం సుందరాకాండ మహాయజ్ఞం నిర్వహించారు. పొక్కునూరి హరినాథ శర్మ, జోస్యుల బాలకృష్ణశర్మ, పోతుకూచి అంజనేయ శాస్త్రి పాల్గొన్నారు.

13 మందికి సీఎం సాయం

అవనిగడ్డ, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గానికి చెందిన 13 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 12.88 లక్షలను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ లబ్ధిదారుల కుటుంబాలకు అందజేశారు.

మెప్మా ప్రదర్శన

మచిలీపట్నం టౌన్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద మెప్మా ఆధ్వర్యంలో మహిళలు తయారు చేసిన వివిధ వస్త్రాలు, రోల్డు గోల్డు నగలు, పిండి వంటలను శనివారం ప్రదర్శించారు. కమిషనర్ బాపిరాజు ప్రదర్శన ప్రారంభించారు. అధికారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఇరుముడులు

మోపిదేవి, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): కె.కొత్తపాలెం రామాలయం వద్ద అయ్యప్ప స్వామి మాలధారుల ఇరుముడుల కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. గ్రామానికి చెందిన 35 మంది మాలధారులు దీక్ష పూర్తి కావటంతో శబరిమలకు బయలుదేరి వెళ్లారు. యువ నేత మండలి వెంకట్రామ్ పాల్గొని ఆశీర్వచనాలు అందించారు. జనసేన మండల పార్టీ అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, మత్తి వంశీ తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులను ఆదుకుందాం

మచిలీపట్నం టౌన్, జనవరి 11 (ఆంధ్రజ్యోతి) : చేనేత వస్త్రాలు కొంటూ చేనేత కార్మికులను ఆదుకుందామని సీనియర్ టీడీపీ నాయకులు గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. పిన్నమనేని టీచర్స్ గిల్డ్ హోంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను గొర్రెపాటి గోపీచంద్ ప్రారంభించారు. టీడీపీ నాయకులు చిన్నం శివనాగేశ్వరరావు, అబ్దుల్ అజీం, మరకాని వాసు, పి.వి. ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

